ఉదయం ** PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
శనివారం
10—5—1980
ANDHRAPATRIKA
Regd H/V.I No.49

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 67
సంచిక : 39
పేజీలు : 6
వెల : 35 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, కాజా పిసీ వార్తలతో వెలువడుతున్నది.
తప్పక చదవండి!

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

రాజ్యాంగ సవరణకు పరిమితంగానే పార్లమెంట్‌కు అధికారాలు : సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 9 : 1976వ సంవత్సరపు రాజ్యాంగం నలభయి రెండవ సవరణలోని యాభయి అయిదవ సెక్షను సుప్రీం కోర్టు నేడు కొట్టివేసింది. రాజ్యాంగాన్ని సవరించడానికి ఈ సెక్షను పార్లమెంట్‌కు అపరిమితమయిన అధికారాలిస్తున్నది

అయితే రాజ్యాంగం నలభయ్ రెండవ సవరణ చెల్లుతుందని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది. రాజ్యాంగం మవులిక స్వరూపాన్ని గాని, ప్రధాన లక్షణాలనుగాని ఈసవరణ నాశనం చేయడంలేదని సుప్రీం కోర్టు తెలిపింది.

అంతేగాక 1973 ఏప్రిల్ 24వ తేదీకి ముందు రాజ్యాంగానికి జరిగిన సవరణలన్నీ చెల్లుతాయని కూడా కోర్టు నిర్ధారించింది.

నలభయిరెండవ సవరణ ద్వారా సవరించబడిన ముప్పయి ఒకటవ అధికరణాన్ని కోర్టు కొట్టివేసింది

తీర్పునకు కారణాలు తర్వాత తెలియజెయబడతాయి.

ప్రాథమిక హక్కులకన్నా ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యం యివ్వడానికి ముప్పయి ఒకటవ అధికరణం ఉద్దేశించబడింది.

రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంట్ గల అధికారానికి సంబంధించిన మూడువందలకు అరవయి ఎనిమిదవ అధికరణంలో వాలుగు, అయిదు సబ్‌సెక్షనులను చేరుస్తున్న యాభయి అయిదవ సెక్షను 42వసవరణ శాసనంలోనిది పార్లమెంట్‌కు గల సవరణాధికారానికి మించినదని. పార్లమెంట్ అధికారాలక గల పరిమితులన్నింటినీ అది తొలగిస్తున్నందువల్ల రాజ్యాంగం యొక్క మవులిక లేదా ప్రధాన లక్షణాలనుగాక లేక మవులిక స్వరూపాన్ని నాశనం చేసే విధంగా రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంట్‌కు అధికారమిస్తున్నందువల్ల అది చెల్లదని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

నలభయి రెండవ సవరణ శాసనంలో ప్రాథమిక హక్కులకన్నా ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యనిచ్చే నాలుగవ సెక్షనను కూడా కోర్టు కొట్టివేసింది.

ఈసెక్షనును సవాలు చేస్తూ దాఖలయిన రిట్ దరఖాస్తు లను అయిదుగురు న్యాయమూర్తులుగల రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. వారిలో నలుగురు న్యాయమూర్తులు పై తీర్పును ప్రకటించారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై.వి. చంద్రచూడ్, న్యాయమూర్తులు శ్రీ ఎ. సి. గుప్తా, శ్రీ ఎస్. ఎల్. అంట్యాలియా, శ్రీ పి.ఎస్. కైలాసం అ నలుగురిలో ఉన్నారు

లయిదవ న్యాయమూర్తి శ్రీ భగవతి విడిగా భిన్నమయిన తీర్పును ప్రకటించారు.

శ్రీమతి గాంధి ఎన్నికల పర్యటన

న్యూఢిల్లీ, మే 9 : మూడు రాష్ట్రాలలోఆరుంపజల ఎన్నికల పర్యటన నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపుఇక్కడ నుంచి బయలుదేరి వెడుతున్నారు.

మే 10,11 తేదీలలో మధ్యప్రదేశ్‌లో పెక్కు బహిరంగ సభలలో ఆమె ప్రసంగిస్తారు. తమిళనాడులో మే 12, 13 తేదీలలోను, మహారాష్ట్రలో మే 14, 15 తేదీలలోను ఆమె పర్యటిస్తారు.

గౌహతిలో భూకంపం

గౌహతి, మే 9 : నేటి సాయంత్రం 5—45 గంటలకు గౌహతి, పరిసరాలలో 5 5సెకెన్లపాటు స్వల్పంగా భూమి కంపించింది. ఎలాంటి ప్రాణనష్టంగాని ఆస్తినష్టంగాని జరిగినట్లు తెలియలేదు.



శ్రీమతి గాంధి వివరణ

ఆప్ఘన్ సమస్య పరిష్కారంలో భారత్ పాత్రకు ప్రాముఖ్యం

న్యూఢిల్లీ మే 9 : ఆఫ్ఘన్ సమస్య పరిష్కారంలో భారతదేశం ముఖ్యమయిన పాత్ర నిర్వహించగలదని అనేక దేశాలవారు భావించారని, కాని ఈ సమస్య చాలా జటిలమైనదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేల్‌గ్రేడ్ నుంచి నేడిక్కడకు తిరిగిరాగానే విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

భారతదేశం ఇప్పటికి ఈ సమస్యపై వివిధ దేశాలతో సంప్రదింపులు ప్రారంభించినవని, బెల్‌గ్రేడ్‌కు వచ్చిన ప్రపంచనాయకులతో చర్చలు జరిగినప్పుడు కొత్త పరిష్కార మార్గాలేవీ ముందుకు రాలేదని ఆమె అన్నారు

విలేకరుల ప్రశ్నలకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ ఆఫ్ఘన్ సమస్య పట్ల ప్రతిపాక్ష శ్రద్ధచూపుతున్నారని అంటే సమస్య జటిలత్వాన్ని పోగొట్టడం ఎలా అన్నారు ప్రశ్నగా ఉన్నదని అన్నారు.

భారతదేశం మళ్లీ కొత్తగా ఏదయినా చొరవ తీసుకొనే అవకాశం ఉన్నదా అని ఒక విలేకరి అడిగారు.

ప్రధాని : ప్రపంచ నాయకులమధ్య కోదానికి ప్రధానంగా కృషి చేసినది మనమే. ఆ నాయకులు కూడా వారిలో వారు పరస్పర చర్చలు కొనసాగిస్తూనే ఉన్నారు. మనం ఏదైనా చొరవ తీసుకోదలిచిన ఎంతవరకు ఫలితం ఉంటుందో కూడా ఆలోచించుకోవాలి.

పాకిస్తాను, ఇరాను, ఆఫ్ఘనిస్తానుల మధ్య తాష్కెంట్ సమావేశాలో ఢిల్లీలో సమావేశం జరగాలన్న ప్రతిపాదన ఏదైనా వచ్చిన నదనాన్న ప్రశ్నకు, ఈ విషయాన్ని ఇప్పటి ఎవరూ ప్రస్తావించలేదని ఆమె సమాధానం చెప్పారు.

ఆఫ్ఘనిస్తాను నుంచి సేనల ఉపసంహరణకు బ్రెజ్నేవ్ పెట్టిన షరతులు ఏమిటనివారో విలేకరి ప్రశ్నించారు.

ఆయన చెప్పారు.

దేవాలయ, పాకిస్థాన్ భూములు ప్రజలను తొలగిరిచేయడం వీలగా దేవాదాయ, వాక్ చట్టాలను కూడా సవరించాలని మంత్రి వర్గం నిర్ణయంగైకొన్నదని శ్రీ రెడ్డి వివరించారు.

కాంట్రాక్టు వాహనాలపై ప్రస్తుతం రు 75 ఉన్న విధింపబడుతుందని, ఈ పన్నును రు 300 వరకు పెంచే అవకాశం కల్పించే విధంగా మోటారు వాహనాల పన్ను చట్టాన్ని సవరించాలని నిర్ణయించారని, ఆయుల నిర్దిష్టంగా ఎంత మొత్తం పెంచేది తర్వాత నిర్ణయింపబడుతుందని ఆయన చెప్పారు

పై బిల్లులలోపాటు మంత్రివర్గం ఆమోదించిన మరి కొన్ని బిల్లులు ఆర్, నవంబరు మాసాల్లో జరిగే శాసన సభల సమావేశంలో ప్రవేశపెట్టబడతాయని ముఖ్యమంత్రి విజిడం చేశారు.

కళ్లెదుట్లో

'నువ్వు ఎలక్షన్లో కష్టపడిందేవుంది పోటీ లేకుండా గెలిచావు అని మీకు మంత్రి పదవి ఇవ్వడం మానేస్తారేమో నండి!'

ఆంధ్రకు రు. 2,128 లక్షలు అడ్వాన్స్ ప్రణాళిక సహాయం

న్యూఢిల్లీ, మే 9: ఆయా ప్రాంతాలకు దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనేందుకు 1979—80 సంవత్సరాలను 16 రాష్ట్రాలకను 13864 లక్షల రూపాయల మేరకు అడ్వాన్స్ ప్రణాళిక సహాయం విడుదల చేయడం జరిగింది.

మొత్తం అడ్వాన్స్ ప్రణాళికా సహాయంలో ఆంధ్రప్రదేశ్‌కు 2028.50 లక్షల రూపాయలు కేటాయించారు.

ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు ఇవి : అస్సాం రు 350 లక్షలు, బీహార్ రు. 546 లక్షలు, హర్యానా రు 200 లక్షలు హిమాచల ప్రదేశ్ రు 300 లక్షలు, జమ్ము కాశ్మీరు రు 150 లక్షలు మధ్యప్రదేశ్ రు 2097 లక్షలు, మహారాష్ట్ర రు 685 లక్షలు, మణిపూర్ రు 260 లక్షలు, మేఘాలయ రు 57.82 లక్షలు, నాగభూమి, రు 53 లక్షలు, ఒరిస్సా రు 1030 లక్షలు, రాజస్థాన్ రు 1620 లక్షలు, త్రిపుర రు 100 లక్షలు, ఉత్తరప్రదేశ్ రు 3121 లక్షలు, పశ్చిమ బెంగాల్ రు 1265 92 లక్షలు.

వివిధ రాష్ట్రాలలో తీవ్రదుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి.

సుమారు 20 కోట్ల మంది ప్రజలు, 12 కోట్ల 30 లక్షల పశువులు ఈ దుర్భిక్షానికి గురికాగా, 380 లక్షల హెక్టారల పంట దెబ్బతింది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, బీహార్, హిమాచలప్రదేశ్, హర్యానా, జమ్ము, కాశ్మీర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ దుర్భిక్ష పరిస్థితులు తీవ్రంగా వున్నాయి.

పాఠశాల భవనం కూలి 8మంది పిల్లల మృతి

కలకత్తా మే 9 నేటి ఉదయం తుఫాను వల్ల 24 పరగణాల జిల్లాలోని సందపసి గ్రామములో ఒక పాఠశాల భవనం కూలి 8 మంది బడిపిల్లలు మరణించారు మరి 30 మంది తీవ్రంగా గాయపడ్డారు.

హింగల్‌జంగ్ ప్రాంతంలో నేటి ఉదయం పెనుతుఫాను సంభవించింది.

విజయవాడకు కొత్త డి. ఎస్. పి.

విజయవాడ, మే 9 . విజయవాడ పట్టణం లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విధానాలకు డి ఎస్ పి గా శ్రీ రాజ్‌నారాయణ్ నేడు పదవీ బాధ్యతలను చేపట్టారు

చేపలు, రొయ్యల పెంపకానికి

సముద్ర తీర ప్రాంతాల్లో 21 వేల హెక్టార్లు కౌలుకు ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 9 : సముద్ర తీర ప్రాంతాలలో సుమారు 21 వేల హెక్టార్లను వివిధ వర్గాలకు చెందిన వారికేవేటుకు ఇచ్చి, అక్కడ చేపలను, రొయ్యలను పెంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది

ఇక్కడ సచివాలయంలో బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఈ ఈ విషయాన్ని వెలుపటా, విరుద్ధంగలు, జాలర్ల పిల్లలకు ఒక్కొక్కరికి ఒక్క హెక్టారు చొప్పున కౌలును ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు

రెండవవర్గం కింద 6 హెక్టార్లను చిన్న పారిశ్రామిక వేత్తలకు ఒక్కొక్కరికి 4 హెక్టార్ల చొప్పున ఇవ్వబడుతుందన్నారు. మూడవవర్గం కింద 5 వేల హెక్టార్లకు కంపెనీలకు ఇతర సంస్థలకు ఒక్కొక్కరికి 200 హెక్టార్ల చొప్పున కౌలుకు ఇవ్వబడుతుందని ప్రత్యేక సందర్భాలలో 400 హెక్టార్లు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

కౌలుదారు తమకు యిచ్చిన ప్రాంతాన్ని ఒక ఏడాదిలో అభివృద్ధి పరచవలసి ఉంటుందన్నారు. కౌలుకాలం గరిష్ఠంగా 20 సంవత్సరాలు ఉంటుంది. హెక్టారుకు నికర ఆదాయం 12 వేల రూపాయలు వుండగలదని అంచనా.

రిక్షా డ్రయివర్లకు లైసెన్సులు

రాష్ట్రంలో సైకిల్ రిక్షా డ్రయివర్లను పాటోలతో కూడిన లైసెన్సులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు ఆయన చెప్పారు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా రిక్షా డ్రయివర్లను నమోదు చేయాలని నిర్ణయించబడిందన్నారు.

అంతేగాక రిక్షా యజమాని కానివారు రిక్షా నడుపరాదని కూడా నిర్ణయించబడిందన్నారు. రిక్షా నడపడానికి గరిష్ట వయస్సు 50 సంవత్సరాలు. కనిష్ట వయస్సు 18 సంవత్సరాలుగా నిర్ణయించబడిందని ఆయన అన్నారు.

అన్ని ప్రాంతాలలో కూడా అక్కడే జనాభా ప్రాతిపదికపై రిక్షాల సంఖ్యను నిర్ణయించాలని భావించాలని ఆయనఅంటూ, హైదరాబాద్‌లో సుమారు 50 వేల సైకిల్ రిక్షాలు వుండవచ్చునని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. రద్దీ ఎక్కువగా వుండే కొన్ని ప్రాంతాలలో రిక్షాల రాకపోకలపై ఆంక్షలు విధించబడడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ జిల్లా పోలీస్ బిల్లుకు మంత్రివర్గం చర్చించి తుదిరూపం ఇచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాల అక్రమణలను ఎట్టి నోటీసు లేకుండా తొలగించే ప్రస్తుత చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల డి. ఎ. పెంపు

హైదరాబాద్, మే 9 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులకు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ సంస్థలు మొదలైన సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమంగా కరువు భత్యం పెంచబడింది.

రాష్ట్ర మంత్రివర్గం నేడిక్కడసమావేశమై ఈ నిర్ణయం గైకొన్నది.

ఈనెల నుండి పై నిర్ణయం అమలులోకి వస్తుంది.

500 రూపాయలకంటే తక్కువ జీతం వచ్చే వారికి రెండున్నర శాతం కరువుభత్యం పెంచబడింది. రు 500 కంటె ఎక్కువ జీతం పొందేవారికి 2 శాతం కరువుభత్యం పెరుగుతుంది.

రు. 500 లోపు జీతం వారికి మొతం కరువు భత్యం ఏడున్నర శాతం, రు 500 పైబడిన జీతం పొందే వారికి మొత్తం కరువు భత్యం 6 శాతం ఉంటుంది,

కరువు భత్యం పెంచడం వల్ల ప్రభుత్వానికి ప్రతి ఏట రు 7,2 కోట్లు భర్తవుతుందని ముఖ్య మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈనెలనుండి గ్రామాధికారులకు, గ్రామ సేవకులక, నెలకు 5 రూపాయల చొప్పున తాత్కాలిక సహాయం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ రజతోత్సవాలు

హైదరాబాద్, మే 9 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ రజతోత్సవాలు ఈఏడాది నవంబరు నెలారంభంలో నుండి 1981 అక్టోబరు వరకు జరపాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వెల్లడించారు.

సచివాలయంలో మంత్రివర్గ సమావేశం తరువాత శ్రీ చెన్నారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ఉత్సవాలు నిర్వహించేందుకుఒక సంఘాన్ని త్వరలో లాము ఏర్పాటుచేయగలమని శ్రీ రెడ్డి చెప్పారు

వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, డాక్టర్ సి. వై. చింతామణి, డాక్టర్ బత్తారి రాఘవాచార్య, శ్రీఅనంత లక్ష్మీపతి, శ్రీ సి. ఆర్. రెడ్డిశతాబ్ది ఉత్సవాలతో ఏడాదిలో జరుపుతున్నట్లు ఆయన చెప్పారు.

గగనపాలానగ్రహకాంతిరేఖ

బొంబాయి, మే 9 : భారత ఉపఖండంలోని వారికి నిన్న రాత్రి ఆకాశంలో అపురూపమయిన సుందర దృశ్యం గోచరించింది. అంగారక, బృహస్పతి గ్రహాలు, మఘా నక్షత్రం ఒకే వరుసలో కనిపించాయి. ఇలాంటిది వెయ్య సంవత్సరాలకొకసారి జరుగుతుంది. ఈ దృశ్యాన్ని నేటి రాత్రి కూడా చూడవచ్చు.

అంగారక, బృహస్పతి గ్రహాలు అందునా మరోక నక్షత్రంతో కలసి ఒకే వరుసలో కనిపించడం చాలా అరుదయిన విషయమని యిక్కడి నెహ్రూ ప్లానిటేరియం డైరెక్టర్ డాక్టర్ వి ఎస్.వెంకటపిందాను తెలియజేశారు.

నిన్న రాత్రి కనిపించిన ఈ అపురూప దృశ్యం 1980లో గగన వీధిన కనిపించే అరుదయిన సుందర దృశ్యాలలో నాలుగవది మొదట మార్చి గ్రహణం సంభవించింది. తత్వాత శుక్రగ్రహణం, చంద్రుడు సన్నిహితమయి కనిపించాలు. మూడవది భూమండలం పూగిసలాడడం ఇది ఇరువయి అయిదు వేల సంవత్సరాలకొకసారి జరుగుతుంది.

గ్రహాల వరుస రేఖలో కనిపించడం పై కొన్ని మూడ నమ్మకాలు ప్రచారంలో ఉన్నాయి. అయితే యుద్ధదేవుడయిన అంగారకుని ప్రభావం బృహస్పతి, మఘా నక్షత్రాలవల్ల తగ్గిపోతుందని కొందరు జ్యోతిషులు అభిప్రాయపడుతున్నారు.

లోకో సిబ్బంది మెరుపు సమ్మె

విజయవాడలో 8 గంటలసేపు రైళ్ల రాకపోకలు బంద్ : వేలాది ప్రయాణీకుల అవస్థ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, మే 9 లోకోసిబ్బంది మెరుపు సమ్మె వల్ల విజయవాడ దాని పరిసర ప్రాంతాలలో నేటి ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం 4 15 గంటలవరకు స్వర్ణజంక్షన్ రైళ్లు, గూడ్సు రైళ్లు, ఎక్కడికక్కడ నిలిచిపోయాయి అధికారులకు సమ్మెబాటకు మధ్య జరిగిన చర్చల ఫలితంగా సిబ్బంది సాయంకాలం 4.15 గంటలకు ఆందోళన విరమించారు కరాచీ కొట్టిన చప్పుడు వెప్పబడుతున్న ఒక ఆర్. పి. ఎఫ్. కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు నిలిచిపోయిన రైళ్లను వాటి వాటిగమ్య స్థానాలకు పంపేస్తున్నారు.

ఈ మెరుపుసమ్మె ప్రారంభించిన దంతో సాయంత్రం వరకు పలువురు ప్రయాణీకులు రైళ్లు వివిధ స్టేషనులలో నిలిచి పోయాయి. 8 గంటల తరువాత పాసింజరు రైళ్లు కాచీ, గూడ్సు రైళ్లు కాని రాకపోకలు లేవు వేలాది ప్రయాణీకులు తిండి లేవులు లేకుండానే అవస్థలు పడ్డారు.

లోకో సిబ్బంది కలిగిన ఎస్. సి. ఎస్. సిబ్బంది కొన్నారని, పలువురి కార్మికుల అరెస్టులు జరిగాయని, గిట్టుబాటు సంఘాలను రద్దుచేశారని, చెప్పి సమ్మెకు దిగినట్లు ఎస్. సి ఎస్. నాయకులు తెలిపారు లోకో సిబ్బంది సమ్మెకు పిలుపునిచ్చారు. సమ్మె ప్రారంభించాలని తెలిపారు

బుధవారం— ఢిల్లీ సెలవుల స్పెషల్, బొంబార్క్ ఎక్స్‌ప్రెస్, కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లింక్ ఎక్స్‌ప్రెస్, పూరి— తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లు ఆ ఉదయం వచ్చినవి వచ్చినట్లే ఎక్కడ నిల్చి ఉన్నాయి ఇవి గాక సంగమ గిరిగో ఎక్స్‌ప్రెస్, సుధీరలో కృష్ణా ఎక్స్‌ప్రెస్, రాయనపాడులోజనతాఎక్స్‌ప్రెస్, విజయవాడ, కృష్ణా కెనాల్, రాయనపాడు రాయనపాడు, గూడ్సు, ముసి ర్‌లో డజనుకు పైగా ప్రయాణీకుల బండ్లు ఇంకా దూరం స్టేషన్‌లలో వందో డజను రైళ్లు నిలిచి పోయి ఉన్నట్లు అధికారులు చెప్పారు.

కొందరిని బస్సుల సౌకర్యం ఏర్పాటు చేసి పంపించేందుకు ప్రయత్నాలు తెప్పించారు. మరి కొన్ని రైళ్లను వేరే మార్గం గుండా నడిపించాలని ప్రయత్నిస్తున్నారు.

సంక్షోభ చేస్తున్న సిబ్బంది నాయకుడు ఆంజనేయులు, వెంకటేశ్వరరావు లతో చర్చలు జరిపినట్లు తెలిపారు. సమ్మెకు దిగిన సిబ్బంది సమ్మెను విరమించి విధులకు హాజరు కావాలని ఆదేశించినట్లు అధికారులు తెలుపుతున్నారు.

నార్త్ యార్డ్ వద్ద నిల్చిపోయిన బండ్లను ఎక్కడికి ప్రయాణీకుల కోసం మంచినీళ్ల సరఫరా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆకలితో అలమటించిన ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలిగించినందుకు అధికారులు క్షమాపణలు చెప్పారు.

పాత విభేదాలను విస్మరించి భారత్, చైనా సంబంధాల మెరుగుకు కృషి : హువా ఆకాంక్ష

బీజింగ్, మే 9 భారత దేశంతో తమ సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి చైనా సంసిద్ధంగా ఉన్నదని చైనా ప్రధాని శ్రీ హువా కువోఫెంగ్ నిన్న రాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి తెలియచేశారు.

భారత దేశం కూడా సంసిద్ధంగానే ఉన్నదని, శాంతి ఉభయదేశాలకు అత్యంత ప్రయోజనకారి అని శ్రీమతి గాంధి ఆయనతో అన్నారు.

శ్రీ హువా బుధవారం హోటల్ గదిలో ఉదయము అర్ధగంటసేపు ఎడిత సంభాషణలో వారు పరస్పరం అలా చెప్పుకోవడం జరిగింది.

పరస్పరం సంఘర్షించుకోవడం, ఇతర దేశాల సంఘర్షణలో పాల్గొంటే కుదుకోవడం కొనసాగితే ఉభయ దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడం అత్యంతదుర్లభమని శ్రీ హువా చెప్పారు.

ఇటీవల చైనా సరిహద్దు సంబంధాలు సంక్షోభ పూరితం, పరస్పర గౌరవం ప్రాతిపదికన రాజీ పడాలని శ్రీ హువా సెలవిచ్చారు

ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికలలో ఇందిరా గాంధి సాధించిన ఘన విజయం

(మిగతా 4 వ పేజీలో)

బహుళ రాజీనామాల్లో కాంగ్రెస్ (ఐ) దెబ్బ తినలేదు : బుటాసింగ్ వివరణ

న్యూఢిల్లీ, మే 9 ముఖ్య ప్రధాన కార్యదర్శి పదవి బాధ్యతలు శ్రీ బూటాసింగ్ రాజీనామా చేయడం వల్ల కాంగ్రెస్ (ఐ) ఎలాంటి దెబ్బ తగులలేదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బుటాసింగ్ అన్నారు.

పార్టీ పదవికి, పార్లమెంటరీ బోర్డు, కార్యవర్గ సభ్యత్వానికి శ్రీ బహుగుణ రాజీనామా చేసిన పి ఐ. సి. సి. వ్యాప్తి ఏమిటని విలేకరులు ప్రశ్నించగా, ఒక వ్యక్తి తన వ్యక్తిగత కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటే, దానిపై వ్యాఖ్యానం ఏమి ఉంటుందని శ్రీ బుటాసింగ్ తీసుకోబోయే శ్రీ బుటాసింగ్ అన్నారు.

శ్రీ బహుగుణ పార్టీ పరిణామాలపై పోయినట్లని ప్రతికలతో పత్రిక పార్టీలు శ్రీ బుటాసింగ్ దృష్టికి తెచ్చారు. ఈ అంశాన్ని నిర్ణయం గనికొనాలని శ్రీ బహుగుణకోరారు అన్నారు,

శ్రీ బహుగుణ పార్టీ వైఖరికి కార్యకలాపాలు పాల్పడడం పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయగలదని అంటే చర్యలు పాల్పడితే తప్పని పి. ఐ. సి. సి. (ఐ) అయితే ఏమి చర్యలు తీసుకోవాలని శ్రీ బుటాసింగ్ అన్నారు.

సాధ్యం కాని అనుకున్నవి కలిపి ప్రధాని తెలిపారు.

ఐ. కా. డి ఎం. కె. పొత్తు నిలవదు

నాగర్‌కోయిల్, మే 9: కాంగ్రెస్(ఐ) డి. ఎం. కె. పొత్తు ఎక్కువ కాలం నిలబడదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. కె. నాయనార్ చెప్పారు.

బహుళ రాజీనామాల్లో కాంగ్రెస్ (ఐ) దెబ్బ తినలేదు : బుటాసింగ్ వివరణ

6వ ప్రణాళికలో నీటి పారుదల విద్యుచ్ఛక్తి పథకాలకు ప్రాధాన్యం

మదనపల్లె మునిసిపాలిటీ - ప్రకటన

మదనపల్లె మునిసిపాలిటీ వారు కొత్తగా నిర్మించిన, ఆంధ్రకేసరి నివాసకల్ప భవనాన్ని మరియు చిత్తూరు బస్ స్టాండులోని షాపు రూములు 5 ఎంపత్తురమ్ముల రాబడి అద్దెకు యిచ్చుటకు సంకల్పించినారు. మదనపల్లె మునిసిపాలిటీ ఆఫీసు సమయం 26—5—1980 తేదీ ఉదయం 10—30 గంటలకు ప్రారంభమగు పబ్లిక్ వేలము ద్వారా, పదరు భవనపు లీజు ఎత్తుయింపబడును. పూరా భవనాన్నిగాని లేక అందులోని యాక్రింది అంతస్తులు మరియు షాపులను వేయుటకు మదనపల్లె మునిసిపల్ కమిషనరుగారు అధికారము కలిగియున్నారు.

(ఎ) ఆంధ్రకేసరి నివాసకల్ప భవనపు క్రింది అంతస్తు

1. హోటలు మరియు లాడింగు రూములు 7
2. ఉత్తరము వైపు యున్న 7 షాపు రూములు.

భవనపు మొదటి అంతస్తు

ఆఫీసులకు గాని బ్యాంకులకు గాని ఉపయోగం. దగు రెండు భాగములు.

(బి) చిత్తూరు బస్ స్టాండులోని షాపు రూములు 6

సూత్ర వివరములు, షర్తులు వివరములు వలయు వారు, మునిసిపల్ ఆఫీసునందు పనివేళలు పేపరందు పొందవచ్చును.

(సం) పి. వి. కృష్ణయ్య
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

DIPR No. 414/C5/Advt/80

భారత ప్రభుత్వము
అభివృద్ధి సాల్ట్ కమీషనర్ కార్యాలయము
కాకినాడ.

ఉప్పు తయారికి టెండరు

విశాఖపట్నం జిల్లా, ఎలమంచిలి తాలూకా, రేవు పోలవరం గ్రామంలో పోలవరం సాల్ట్ ఫ్యాక్టరీకి చెందిన సుమారు 242.85.50 ఎకరాల 98.18 హెక్టార్లు విస్తీర్ణం గల పాల్ట్ డిపార్టుమెంటల్ వారి భూమి ఉప్పు తయారీ నిమిత్తం గలదు. ఈ భూమిని రెండు స్వయం ప్రతిపత్తిగల బ్లాకులు (బ్లాకు నెంబర్లు II మరియు III)గా 20 సీజన్లకాలం పాల్ట్ కాలుకు ఇవ్వబడును. ఒక్కొక్క బ్లాకు క్రమంగా 115.57.50 ఎకరములు మరియు 127.28 ఎకరములు విస్తీర్ణం గల్గి వుండును. భూమిని తనిఖీ చేసుకొనే నిమిత్తం పాల్ట్ ఫ్యాక్టరీ ఆఫీసర్, పోలవరం (గ్రూపు, నక్కపల్లి, విశాఖపట్నం జిల్లా వారిని సంప్రదించవలెను.

భూమి రెండు బ్లాకులకు సంబంధించిన టెండరు నియమనిబంధనలు మరియు కూలి వివరాలను ఈ క్రింది అధికారుల నుండి పొందవచ్చును. ఒక్కొక్క బ్లాకుకు టెండరు విడివిడిగా అన్నివిధాల పూర్తిచేసి వాటిని అసిస్టెంట్ సాల్ట్ కమీషనర్, వార్డన్, డివిజన్, కాకినాడ—533033 తూ. గో. జిల్లాకు చి. 20—5—1980 మ. 3 గం. వరకు పంపగలెను.

1. సాల్ట్ ఫ్యాక్టరీ ఆఫీసర్, పోలవరం (గ్రూపు, నక్కపల్లి (పోస్టు) విశాఖపట్నం జిల్లా.
2. సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్ నౌపాడా శ్రీకాకుళం జిల్లా.
3. అసిస్టెంట్ సాల్ట్ కమీషనర్. కాకినాడ—533033 తూ. గో. జిల్లా.

davp 563(23)/80

Andhra Pradesh State Electricity Board

నొటిఫికేషన్

సిటీ సర్కిల్, హైదరాబాద్ యొక్క తక్కువ టెండర్ వినియోగదారుల బిల్డింగ్‌ను కంప్యూటరుద్వారా తయారుచేయుటకు జంటనగరాలైన హైదరాబాద్ మరియు సికింద్రాబాదులలో తమ అవసరాలకి తమ స్వంత కంప్యూటర్‌ను గల్గి వున్న సంస్థల నుండి సీలువేసిన టెండర్లు మానేజింగ్ ఇంజనీర్, అపరేషన్, సిటీ సర్కిల్, హైదరాబాద్‌చే తి. 31.5.1980 మ. 3 గం. లకు ముందుగా చేరునటు కోరబడుచున్నవి.

టెండర్లలో ఈ క్రింది వాటికి సంబంధించి స్పష్టంగా తెలుపబడి వుండవలెను.

1. సిస్టం డిజైన్, ప్రోగ్రామింగ్, టెస్టింగ్ మరియు పని నిర్వహించుటలో ఒక పర్యాయ మువకు అగు చార్జీలు.
2. వినియోగదారుల మాస్టర్ ఫైల్‌ను తయారు చేయుట.
3. వినియోగదారుని ఒక్కింటికి బిల్డింగ్ మరియు అకౌంటింగ్ చార్జీలు.

కంప్యూటర్ తయారు చేయవలసిన లవుట్—వుట్ డాక్యుమెంట్ల వివరాలు స్పెసిఫికేషన్లలో తెలియపరచబడి వున్నాయి. ఈ స్పెసిఫికేషన్లకై రు. 5ను అకౌంట్స్ ఆఫీసర్, (ఎక్సిక్యూటివ్) సిటీసర్కిల్, హైదరాబాద్ పేర్న డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లిస్తూ తి. 15—5—1980 న మ. 3 గం. వరకు పొందవచ్చును.

టెండరు గల్గి వున్న సీల్డు కవరును సూపరింటెండింగ్ ఇంజనీర్, అపరేషన్, సిటీ సర్కిల్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్ అను చిరునామాకు పంపుతూ కవరు పైభాగాన ఈ క్రింది వివరాలు వ్రాస్తూ..

"Tender for Computerisation of L. T. Bills, D. D. for E. M. D. enclosed. Boards terms and conditions accepted."

కార్యాలయంలో తి. 31—5—1980 న మ. 3 గం.లు మరియు తాలు పర్చి, ఇది మంజూరుచేయుటకు అనేదినమున మ. 3 30 గం. లకు ఈ క్రింది సంతకందారునిచే టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

యోగ్యతల పై ఆధారపడి సమర్థవంతమైన సంస్థకు పనిని అప్పగించడ విషయం బోర్డుకు అధికారం గలదు. ఈ విషయంలో విభిన్నమైన వివాదములు పరిగణింపబడవు. రోజుకు కనీసం 30,000 లకు పైగా ట్రాన్సాక్షన్లను నిర్వహించడానికి డాటా తయారీ తగినంతగా పొందాలు మరియు రీసెప్ట్ ప్రతిపాద 22 రోజులోగా చేయుగల కెపాసిటీ సంస్థ గల్గి వుండాలి.

ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ సంస్థలలో పెద్దతరహా వాణ్యాం సకాలంలో చేయుడానికి, సరైన విధానంలో పనిని నిర్వహించడం గతంలో అనుభవం గల్గి వుండవలెను. తమ, కస్టమర్లు నుండి పనిని సంతృప్తికరంగా నిర్వహించినట్లు తెలుపు రెఫరెన్సులు నియుక్తము, టెండరుతో జతపరిచి పంపవలెను. ప్రత్యామ్నాయ నిర్వాణాలు కనీసంగా వేరే ఇతర కంప్యూటర్ సర్వీసెస్ బ్యూరోలో ఒప్పందము కుదుర్చుకొని వున్నట్లు అగ్రిమెంటు స్వతంత్ర సకల దాఖలపరచవలెను.

ఫుల్ స్కేల్ పద్ధతిపై సంస్థ గల్గి వున్న సిస్టమ్ అనాలిసిస్/ప్రోగ్రామర్స్ సంఖ్యను, మరియు ఈ ప్రాజక్టు నియమింపబడే వారిసంఖ్యను కూడ తెలియపరచవలెను.

ఈ పని నిమిత్తం ఉపయోగించు కంప్యూటర్ సిస్టం యొక్క పేరు, స్పెసిఫికేషన్ వివరాలు తెలియపరచవలెను.

ఏదేని ఇతర వివరాలకు, అకౌంట్స్ ఆఫీసర్(రెవెన్యూ) ఎ పి ఎస్ ఇ బోర్డు సిటీ సర్కిల్, విద్యుత్ సౌధ, హైదరాబాదును సంప్రదించగలవు.

(సం) జి. సుందర్ రాజ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
అపరేషన్ : సిటీ సర్కిల్, హైదరాబాద్.

DIPR No. 378/C4/Advt/80

పోలీస్‌స్టేషన్‌పై బందిపోట్ల దాడి : ఇద్దరి కాల్చివేత

గ్వాలియర్, మే 9: ఇక్కడకు 90 మైళ్ల దూరంలో ఉన్న పందోకర్ పోలీసు స్టేషన్‌పై బందిపోట్లు ముగ్గురు సాయంకాలం దాడి చేసి ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, ఒక కానిస్టేబుల్‌ను కాల్చి చంపివేసింది. మరో అయిదుగురు కానిస్టేబుళ్లు ఈ దాడిలో గాయపడ్డారు. వీరి పిస్తోళ్లను, తూటాలను బందిపోట్లు దోచుకుపోయారు.

అయిదారుగురు బందిపోట్లు మొన్న సాయంకాలం 6.30 గంటలకు విచక్షణారహితంగా పోలీసు స్టేషన్‌పై కాల్పులు జరిపారు.

నిందితుల కోసం పోలీసు దళాలు అడవుల్లో గాలిస్తున్నాయి.

కావలెను

బూమ్ హవాయి రబ్బరు చెప్పులకు అన్ని పూళ్లలోను లోకల్ స్టాకిస్టులు కావలెను. వివరములకు సంప్రదించండి.
పి.బి. నెం.711, విజయవాడ—520010.

EDUCATIONAL

ప్రయివేటుగా హాజరుకండి. ఎం.కాం. ఎం. ఎ. [ఒకటి/రెండు సిట్టింగులు] 2వ తరగతికి పూచిగలదు. స్పెస్పెక్టసు రు.2ఎం.పి
SHANTHI TUTORIALS,
Hanumanpet Vijayawada. 3

కావలెను

బి. ఇ. డి. లు, పోస్టు గ్రాడ్యుయేట్‌లు తెలుగు, హిందీ పండితులు, 5వ తరగతి వరకు ట్రైనింగ్ కానివారైనా బోధన అనుభవముగలవారు [స్త్రీలకు ప్రాధాన్యత] పి.ఇ.టి. డ్రాయింగు, హోమ్ సైన్సు [యువకులు] కావలెను.
విశ్వభారతి విద్యానికేతన్,
గుడివాడ—521 301.

జిల్లాపరిషత్ కార్యాలయము
గుంటూరు

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా పరిషత్ ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు జిల్లా పరిషత్తు ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి గారిచే తేది : 19—5—80న సాయంత్రము గం. 4.00 వరకు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము గం. 4.30 లకు ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారిగారిచే తెరువబడును.

టెండరు షరతులు మరియు షెడ్యూల్డు రు. 2—00లు గుంటూరు జిల్లా పరిషత్ సాధారణనిధులకు చెల్లించినవారికి దరఖాస్తుపై ఆఫీసు పని చేయుకాలమందు యివ్వబడును.

సం డా. ఆలాల సుందరం,
ఉపముఖ్య కార్యనిర్వహణాధికారి.

ప్రకటన

మా క్లయింటు చిలకలూరిపేట తాలూకా పాలపర్రు గ్రామకాపురస్తుడు కాకరపర్తి ఆదిశేషయ్యగారి కుమారుడు నాగభూషణం వలన సమాచారము పొంది తెలియజేయునది.

మా క్లయింటు పెద్ద కుమారుడైన పూర్ణారావు యిప్పటికి కొంది మాసములుగా దురభ్యాసములకు అలవాటు పడి దుర్వ్యయములు చేయుచూ యింటి పట్టున ఉండక తన యిష్టప్రకారం ప్రవర్తించుచూ ఉండినాడు. సదరు పూర్ణారావు కుటుంబ అస్తిలో తన వాటాను వదులుకొనినది 21—4—80న రిజిష్టరు హక్కు విడుదలదస్తావేజు వ్రాయించి యిచ్చినాడు. కనుక సదరు పూర్ణారావుకు మా క్లయింటు కుటుంబ అస్తిలో ఏలాంటి సంబంధములు లేవు. మా క్లయింటును యిబ్బంది పెట్టవలెనని దురాలోచనముతో సదరు పూర్ణారావు లోగడ తేదీలలో ప్రాశంకరి నోట్సు, ఎగ్రిమెంట్సు వ్రాయడలచినట్లు మా క్లయింటుకు తెలియవచ్చింది. కనుక సదరు పూర్ణారావు వలన ఎటి కాగితములు వ్రాయించుకొనినను అని అన్నియు చెల్లనివియూ. మా క్లయింటును బద్ధ పరచవనియూ ప్రకటించడమైనది.

బి. ఎల్. వి. రమణమూర్తి, అడ్వకేట్
తేది 6-5-80 నర్సారావుపేట.

భారత ప్రభుత్వము
జియోలాజికల్
సర్వే ఆఫ్ ఇండియా

యు ఎస్ ఎ లో తయారు చేయబడి దిగుమతి చేసుకోబడి వున్న పెన్ డ్యూటీ సైజ్ [పెంచెస్ సిస్టంను చేయుటకు డిప్యూటీ డైరెక్టర్ జనరల్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ రీజియన్, 6—3—11/1, సోమాజిగూడ, హైదరాబాదు—500482 (ఆం.ప్ర.) చే సీలు వేసిన టెండర్లు తి. 20.5.1980 వరకు కోరబడుచున్నవి. అంచనా విలువరు.145000 టెండరు షెడ్యూళ్ళను నెలు ఒకటికి రు.10 (తిరిగి ఇవ్వబడదు) చెలించి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (క్యాష్) జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ రీజియన్85—5—449 ముకరంజాహి రోడ్, మసీరాంజన్ బిలింగ్ హైదరాబాద్—500001 నుండి తేది 8.5.1980 నుండి 20.5.1980 వరకు పొందవచ్చును. ఇతర వివరాలకు7.5.1980 తేదీతోగల ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడండి.

davp 606 (17)/80

శ్రీ సుందరయ్య పిలుపు

తుఫాను రక్షణ భవనాలను విజ్ఞాన కేంద్రాలుగా వినియోగించుకోవాలి

[ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి]

సత్యనారాయణపురం, [తాడేపల్లి] మే 9: తుఫాను రక్షణ భవనాలను గ్రామస్థులు సద్వినియోగ పరచుకోవాలని వాటి నిర్మాణ పథకాలు ప్రజల ఏకాంతాలని, వాటి నిర్మాణాన్ని కేంద్రాలుగా విలసింప చేయాలని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రాయకుడు శాసన సభ్యుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య దివి రాలాకా సత్యనారాయణపురం [వాడపాలెం] జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

దాదాపు లక్ష 70వేల రూపాయల వ్యయంతో మార్క్సిస్టుపార్టీవారు యిక్కడ నిర్మించిన ప్రజాశక్తి తుఫాను రక్షణ భవనానికి శ్రీ సుందరయ్య నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

ఉత్సవ సభకు శ్రీ మోటూరి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

ఉత్సవ సందర్భంగా ఏర్పాటయిన బహిరంగ సభలో శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ ఉప్పెన - తుఫానులకు గురయిన బందరు -దివి తాలూకా గ్రామాలలో ఇంకా పరిష్కరింపబడవలసిన సమస్యలు చాలా ఉన్నాయని తుఫాను రక్షణ భవనాలు రెండువేలు నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నా 25 -30 మాత్రమే గాత్ర అయినాయని కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మరికొన్ని యింకా ప్రారంభం కావలసి ఉన్నవని అన్నారు.

ఎటు ప్రజాహిత సమస్యలు వొచ్చాయో ఎర్రచెరువు గ్రామంలో మార్క్సిస్టు పార్టీవారు తుఫాను రక్షణ భవనంనిర్మించనున్నామన్నారు.

తుఫాను సంభవించి రెండుస్థర సంవత్సరాలయినా ఆ సమస్యలు యింకా గాత్రగా కోలుకోవడం జరుగకపోవడమే. ప్రతి గ్రామానికి రక్షణ భవనం ఉండాలని, సముద్రపు కరకట్ట నిర్మాణం పని సాధ్యమైనంత త్వరలో ఈ సంవత్సరం లోగా పూర్తి కావాలని అయన అన్నారు.

కొడుబారిన భూములకు సకాలంలో నీరు అందచేయాలని బుడమేరు చెల్లింపునకు వాయిదాలు యివ్వాలని పన్నులు బకాయిలు రద్దు చేయాలని స్వయసాయదారులు కోరుతున్నారన్నారు.

ఈ ప్రాంతంలో పక్కారోడ్లు సౌకర్యం ఏర్పాటు కానాలని వర్షాకాలంలో మార్గం సరిగా లేక ప్రజలు యిబ్బంది పడుతున్నారన్నారు.

శాసన సభ్యుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ ఇంత వరకు 20—21 సెట్టరులు పూర్తి అయినాయని ,3500 యిండ్లు కట్టారని, ఇంకా కొన్ని నిర్మాణంలో ఉన్నాయని అన్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వారు తుఫాను బాధిత సహాయ కార్యక్రమాలలో పాల్గొని పని చేసినందుకు సమర్పయలు సంఘం తరఫున మెమెంటోలు అందించారు.

శాసన సభ్యులు శ్రీమతి గుండూరు ధనలక్ష్మి శ్రీ కాపు బాలగంగాధరరావు ప్రసంగించారు.

కృష్ణా జిల్లా కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి ప్రసంగిస్తూ ప్రజలు మరుమ్మారిగా సహకరించినదే అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణ కార్యక్రమాలు చురుకుగా ముందుకు సాగజాలదన్నారు. ప్రజాసహకారం లేకపోతే కుంటుపడుతాయన్నారు.

ఆత్మనిబ్బరంతో చెదరని ధైర్యముతో వ్యవహరించడం వల్లనే ప్రాంతాలలో ఉప్పెన వారు యింతవరకైనా కోలుకోగలిగారే గాని కేవలం ఏకో యితరుల నుంచి వచ్చిన పొట్టాటు ప్రభుత్వం తోడ్పాటులో మీద మాత్రమేకాదని గ్రహించవలసి ఉంటుందన్నారు.

కృష్ణాజిల్లాలోని మెట్ట ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలకోసం ప్రభుత్వంవారు 60లక్షలరూపాయలు మంజూరు చేసారన్నారు. కమ్యూనిటీ బిరిగేషన్ పనులకు 30 లక్షలు, అభివృద్ధి కార్యక్రమాలకు 30 లక్షలు వ్యయపరస్తారు. సర్వకారులైతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సాగే కార్యక్రమమిది.

పాలుత అహ్వానితులకు శ్రీ టి. వి. సుబ్బయ్య స్వాగతం చెప్పారు.

నీతిబద్ధ రాజకీయాల పునరుద్ధరణకు భారతీయ జనతా నిశ్చయం : శ్రీ బక్త్

జయపూర్, మే 9: భారతీయ జనతాపార్టీ దేశంలో నీతిబద్ధ రాజకీయాల పునరుద్ధరణకు కృతనిశ్చయమై ఉన్నదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సికిందర్‌బక్త్ నొక్కివక్కాణించారు.

శ్రీమతి గాంధి, ఆమె పార్టీ దేశంలో ఆరంభించిన అవినీతికర రాజకీయాలపై పోరాటం చేయగలది భారతీయ జనతా పార్టీ మాత్రమే నన్నారు.

రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ స్వయంగానూ, కాంగ్రెస్ [ఐ]కి చెందని ఇతర పక్షాలతో కలసిగాని ప్రభుత్వాల నేర్పరిచేందుకు అవకాశాలున్నాయని ఆయన అన్నారు.

అంతకు ముందు శ్రీ బక్త్ రాజస్థాన్‌లో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారోద్యమాన్ని ఆరంభిస్తూ ఈ దేశంలో ప్రజాస్వామ్యం సాగుతుందా లేక ఒక కుటుంబ పాలన సాగుతుందా అనేది ఈ ఎన్నికలు నిర్ణయించాలన్నారు.

రాష్ట్రాల్లో ఇందిరా కాంగ్రెసేతర పక్షాలు అధికారంలోకి వస్తేనే నిరంకుశత్వ ప్రమాదం నివారింపబడగలదని అన్నారు.

త్వరలో చైనాచే పసిఫిక్‌లో ఖండాంతరవేధి ప్రయోగం

వెల్లింగ్‌టన్, మే 9 : చైనా అణుశక్తి రాకెట్ ప్రయోగపద్ధతిని పటిష్టం గావించుకొన్నది. త్వరలో తన ప్రథమ ఖండాంతర వేధి దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో పరీక్షార్థం ప్రయోగించబోతున్నది.

ఈ సంగతి నిన్నిక్కడ న్యూజిలాండ్ ప్రధానమంత్రి రాబర్ట్ ముల్‌డూన్ వెల్లడించారు. ఈ ప్రయోగం గురించి, తమకు చైనా నుంచి అధికారికమయిన వర్తమానం అందిందని ఆయన చెప్పారు.

మైక్రోనేషియాలోని పాలమస్ దీని ప్రాంతంలోని కిరిబైయావాలా సమీపంలోని సముద్ర జలాలలో చైనా ఈ ఖండాంతర వేధిని ప్రయోగించనున్నట్లు ఇతర ప్రభుత్వ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

అయితే ఈ ప్రయోగానికి నిర్ధారణ అయిన తేది గురించి శ్రీ ముల్ డూన్ పేర్కొనలేదు. ఈ ప్రాంతానికి సంబంధించి ఇది ప్రథమ కక్ష్యంచేదనే కారణం చేత మాత్రమే గాక, విస్తృతమయిన పరిణామాల దృష్ట్యా కూడా ఇది చాలా ప్రభావమైన విషయం అని ఆయన అన్నారు.

దక్షిణ పసిఫిక్‌లో చైనా పరీక్షిస్తున్నట్లు ప్రకటించిన తొలి ఖండాంతర వేధి పరీక్ష ఇది అని విశ్వసించబడుతున్నది. చైనా తన సైనిక స్థోమతను పెద్ద స్థాయి మిసైలీల సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి చేయటానికి నిర్ణయించిన పరిస్థితులను న్యూజిలాండ్ అర్థం చేసుకొనగలిగింది అని శ్రీ ముల్‌డూన్ చెప్పారు.

అయితే అగ్ర రాజ్యాల మధ్య పెరిగిపోతున్న ఆయుధాల పోటీ గురించి ప్రభుత్వం, ఆందోళన వ్యక్తం చేయటం కంటే గత్యంతరం కనపడటంలేదు. కీలక ఆయుధాల నిర్మాణాన్ని అభివృద్ధి చేసు చేయకోవలసిన పోటీకి దారితీసే పరిస్థితులను గురించి ప్రభుత్వం విచారం వ్యక్తం చేయడం మాత్రమే చేయగలిగింది అని న్యూజిలాండ్ ప్రధానమంత్రి పేర్కొన్నారు.

—:o:—

అహ్మదాబాద్, మే 9: మొన్న సురేంద్రనగర్ పట్టణ జరిగిన పిడుగు ప్రమాదంలో మృతుల సంఖ్య 48కి పెరిగింది. నిన్న 24 గురు మృతిచెందారు.

రంజిత్‌సింగ్ జాడ తెలిపినవారికి రు 30వేలు బహుమతి ప్రకటన

న్యూఢిల్లీ మే 9 : నిరంకారి బాబా గుర్బచన్‌సింగ్‌ను హత్య చేసినట్లు అనుమానించబడుతున్న రంజిత్‌సింగ్‌ను పట్టుకోడానికి దారితీసే సమాచారం తెలిపినవారికి 30 వేల రూపాయలు బహుమతి ఇవ్వగలమని సి. బి. ఐ. నిన్న ప్రకటించింది.

యు.పి.లో పెనుగాలి దుమారంవల్ల పలువురి మృతి

లక్నో, మే 9 : గత సోమవారం ఉత్తర ప్రదేశ్ తూర్పు ప్రాంతాలలో చెలరేగిన గాలిదుమారంవల్ల కనీసం 64 మంది ప్రాణాలు కోల్పోయారు. వెయ్యిమందికి పైగా గాయపడ్డారు.

బస్తీ జిల్లాలో 50 మంది చనిపోయారని, వీరిలో చాలా మంది స్త్రీలు, పిల్లలని, గోండాలో 7 గురు పిల్లలు, ఖీరాజ్ గార్ జిల్లాలో అయిదుగురు పిల్లలు, ఒకపురుషుడు ఫైజాబాద్‌లో మరో వ్యక్తి పోయారని ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

2 లక్షల వెట్టుపడిపో యా యన్నివాల వోట్ల రోడ్లపై అవరోధాలను ఏర్పడ్డాయని ఈ వార్తలు తెలుపుతున్నవి.

కారు ఢీకొని ఒకని మృతి

బందరు, మే 9 : సుంగిన పూడిచిచి నుండి హైదరాబాదు బృందంతో వస్తున్న ఒక చిన్న కారు పాతురెడ్డిపాలెం బస్సు స్టాపులో వున్న నిమ్మల సుబ్బారావు [40] అనే పెద్దారు వ్యక్తిని గుద్దు కోవటంతో ఈ వ్యక్తిని అసుపత్రిలో చేర్చారు. అతను చనిపోయాడు. డ్రైవరును అరెస్టుచేసినట్లు తాలూకా సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ వై. వెంకన్నదొర చెప్పారు. [స్వ.వి]

పల్లెప్రాంతాలలో సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వ దీక్ష

—మంత్రి శ్రీ రోశయ్య వివరణ

తెనాలి, మే 9 : మన రాష్ట్రంలోని పల్లె ప్రాంతాలలోని ప్రజలు మంచినీటి సరఫరా, వైద్య సౌకర్యం, విద్య, వైద్య మొదలైన ప్రాథమ సౌకర్యాలు లేక బాధపడుతున్నారని నీటిని కల్గజేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య ఇక్కడికి సమీపాన దూరంలో ఉన్న చుండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ అన్నారు. పట్టణాలలో 1500 మందికి ఒక పడక వంతున వైద్య సౌకర్యంగలదని ఇనిగాక వైద్య, రవాణా మొదలైన ఇతర శాఖలకుకూడా ప్రత్యేక వైద్యశాలలుండగా గ్రామాలలో 3500 మందికి ఒక పడక వంతున వైద్య సౌకర్యాలున్నవని ఈ పరిస్థితిని అధిగమించడానికి భవనాలను కారణమని దానిని నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి చెప్పారు.

1977లోను తిరిగి 79లోను సంభవించిన తుఫానుల వల్ల వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోవడమేగాక, ప్రజలు పునరావాసానికి ప్రభుత్వం కోట్లు రూపాయలు ఖర్చు చేయవలసి వచ్చిందని, గత ఆర్థిక సంవత్సరంలో వర్షాభావంవల్ల ఏటంగా దిగుబడి తగ్గి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బ తిన్నదని, వార్షాభావ పరిస్థితులను ఎరిశీలించి ఒక నివేదికను సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి ఒక నిపుణుల బృందం వచ్చిందని మంత్రి శ్రీ రోశయ్య చెప్పారు.

భూమి శిస్తును రద్దు చేసి దాని స్థానంలో మార్కెటులో అమ్మే ధాన్యం పై మాత్రమే పన్ను వసూలు చేయడం వల్ల చిన్న రైతులు స్వంతానికుపయోగించే ధాన్యంపై పన్ను పడదని అంతేగాక ప్రస్తుత వైవరీత్యాల వల్ల పంట నష్టం వాటిల్లినప్పుడు రైతులు నష్టాలే పన్నులు చెల్లించవసరములేదని మంత్రి అన్నారు. రైతు పండించే వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లభించడంలేదని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం గోధుమ విషయంలో అనుసరించే సబ్సిడీ విధానాన్ని ధాన్యం విషయంలో గూడా వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో న్యాయం చేకూర్చగలదన్న ఆశాభావాన్ని శ్రీ రోశయ్య వ్యక్తం చేశారు.

మండూరు హరిజనవాడలో నిర్మించబడుతున్న హరిజన కాలనీని మంత్రి దర్శించారు.

అంతకుముందు పలివేరులో మంత్రికి జరిగిన సన్మాన సభలో గ్రామస్థులు పలివేరు రైల్వే స్టేషన్‌కు పూర్వపు స్థాయిని చేకూర్చాలని యడ్లపల్లి బానెల్ పూడిపోయి మెరకలయి నందువల్ల పలివేరు పెదగాదెలవర్రు గ్రామాలకు చెందిన 3వేల ఎకరాలకు సరిగా నీరు లభించడం లేదని, ఈ కాల్వ మరమ్మతును వెంటనే ఈ సీజన్‌లోనే పూర్తి చేయించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. [స్వ.వి]

నిరంకారీలకు పిలుపు
వారంలోగా బాబా హంతకులు అరెస్టు కాకపోతే సత్యాగ్రహం

న్యూఢిల్లీ, మే 9 : వారం రోజులలోగా బాబా శ్రీ గురుబచన్‌సింగ్ హంతకులను అరెస్టు చేయడం జరగకపోతే పంజాబ్ నిరంకారీ మండల్‌కు చెందిన వారందరూ దేశమంతటా అన్ని రకాల త్యాగాలకు సిద్ధం కావాలని మండల్ పిలుపు నిచ్చింది.

మండల్ అధ్యక్షులు శ్రీ గోవిందసింగ్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ బాబాను రక్షించడంలో ప్రభుత్వ వైఫల్యానికి విరుద్ధంగా దేశ వ్యాప్తంగా సత్యాగ్రహం చేయడంకన్నా మార్గాంతరం లేదు.

నిరంకారీలంతా జైళ్లకు వెళ్లేందుకు సిద్ధం కావాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
ఎ పి ఎస్ ఆర్ టి సి కు
అద్దెపై బస్సులు కావలెను

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ తమయాట్లపై స్టేజి క్యారేజీలుగా కార్పొరేషన్ పర్యవర్తణ క్రింద నడుపుటకు పోటీదారులకు రు. 1.75 పైసలు (ఎం.టి.టి.ఎస్.ఎండ్ టోల్ టాక్సులు మినహాయించి) లేదా రు. 46(క్యాపిటల్)గా తగ్గకుండ సీటింగ్ కెపాసిటీ గల బస్సులను కార్పొరేషన్ అద్దెకు తీసుకోదలచినది. బస్సు యజమానులు తమ స్వంత డ్రైవరును ఏర్పాటు చేయుటకు పనిచేయు పరిస్థితి/అలాట్, టూరిస్టులు ఖరీదులు మరియు లోకల్ కార్పొరేషన్‌చే నిర్ణయించబడిన వేళలకు బస్సులను నడిపించుటకు ఏర్పాటు చేయుటకు పూర్తి బాధ్యత వహించగలరు. కార్పొరేషన్ అవసరమైన టికెట్లను పేపర్లతో పాటు కండక్టరును ఏర్పాటు చేస్తుంది. ఈ పథకం కార్పొరేషన్‌చే నిర్వహించబడిన దాన్ని నిలుపు నిబంధనలకు లోబడి వుండును. బస్సులను ఇవ్వగోరు వ్యక్తులు, అద్దెకు ఇవ్వగోరు బస్సుల వివరాలు, ఉదా: రిజిస్ట్రేషన్ మరియు, పనితనాన్ని, నడిపిన కాలం, సీటింగ్ కెపాసిటీ మొదలగు వివరాలు తెలుపుతూ డివిజనల్ మేనేజర్లకు దరఖాస్తు చేయవచ్చును. అగ్రిమెంటు యొక్క నియమనిబంధనల ఇతర వివరాలు డివిజనల్, మేనేజర్ల నుండి పొందవచ్చును.

వైస్ చైర్మెన్ అండ్ జనరల్ మేనేజర్.

APSRTC/622 107/80
DIPR No 383/C4 Advt 80

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

నం. 1(3) 683/80. తేది : 1—5—80

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ వారికి యీ క్రింది క్రిమిసంహారక మందులను సరఫరా చేయుటకై సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. ఫంగిసైడ్స్

1. కాపర్ ఫంగిసైడ్స్ 50% డబ్ల్యు పి (ఆక్సిక్లోరైడ్స్)
2. బెంక్ జేబ్ ఫంగిసైడ్స్ (డబ్ల్యు. పి.)
3. జిరం
4. ఇడిఫెన్‌ఫాస్ 50% ఇసి
5. ఫెనిల్ మెర్క్యూరి యాసిటేట్ 1% (పి ఎం ఎ)
6. సల్ఫర్ డస్ట్ 85%
7. థిరం

సుప్రీం కోర్టు తీర్పు

ఆంధ్రప్రదేశ్ భూ గరిష్ఠ పరిమితి చట్టం చెల్లుబాటు

న్యూఢిల్లీ, మే 9: ఆంధ్రప్రదేశ్, [illegible] రాష్ట్రాలు, యు. పి., హరియానా, [illegible] బెంగాల్ ప్రభుత్వాలు చేసిన భూగరిష్ఠ పరిమితి చట్టాలు చెల్లవంటూ దాఖలయిన రిట్ దరఖాస్తులను సుప్రీం కోర్టు కొట్టివేసింది.

అయితే రాష్ట్రాలు చేసిన భూగరిష్ఠ పరిమితి చట్టాలు రాజ్యాంగబద్ధమే అని సుప్రీం కోర్టు ప్రకటించింది.

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై. వి. చంద్రచూడ్ అధ్యక్షతన గల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది.

ఆంధ్ర రాష్ట్రం చేసిన వ్యవసాయ భూగరిష్ఠ పరిమితి [గరిష్ఠ పరిమితి అగ్రిం దేవి] చట్టం చెల్లుబాటుకు సంబంధించి [illegible] రిట్ దరఖాస్తులు [illegible] దరఖాస్తులను [illegible] ఆంధ్ర సుప్రీం కోర్టు కొట్టివేశారు.

శ్రీ దామోదరం సంజీవయ్య 8వ వర్ధంతి, సందర్భంగా పార్లమెంట్ లోని ఒయాసిస్ స్మారక చిహ్నం వద్ద బుధవారం ఉదయం పూలమాల వుంచుతున్న ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి

మహారాష్ట్రలో 17 మంది పోటీకాంగ్రెస్(ఐ) అభ్యర్థులు

[illegible] 17 మంది కాంగ్రెస్ [illegible] అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

డా. పి. ఎం. డెసాయి [illegible] ప్రచార ఆరంభించారు. [illegible] నాగపూర్ బిల్లాలో నిడ్రమేటి మనోహర్ పర్యటించి [illegible] శ్రీ దత్తాసాహెబ్ ముఖర్జీ పోటీ చేస్తున్నారు. శ్రీ ఎంబర్ ఇటీవలే కాంగ్రెస్ [ఐ]లో చేరారు.

డా. డెసాయి [illegible] ఎన్నికల మహారాష్ట్ర, బొంబాయి, తదితర ప్రాంతాల్లో [illegible] లభించి పోటీ కాంగ్రెస్ [ఐ] ఏర్పడింది.

తమిళనాడులో మూడు అల్లుళ్ల పోటీ

మద్రాసు, మే 9: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో లండూర్ నియోజక వర్గంలో స్వతంత్రుడుగా పోటీ చేస్తున్న శ్రీ టి. ఎన్. లక్ష్మణస్వామి ఆయన మేనల్లుడు శ్రీ ఎన్. పి. ఎన్. సంపత్ కాంగ్రెస్ [ఐ] తరపున పోటీ చేస్తున్నారు.

రంగంలో అన్నా డి. ఎం. కె. ఒకరు అభ్యర్థులు మరి ఇద్దరున్నారు.

ఒరిస్సాలో 55 మంది మాజీ మంత్రుల పోటీ

భువనేశ్వర్, మే 9 : ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 55 మంది మాజీ మంత్రులు [అందు నుగ్గురు కేంద్ర మంత్రులు] అభ్యర్థులుగా రంగంలో ఉన్నారు.

వారిలో శ్రీయుతులు బిజూపట్నాయక్, [లోక్‌దల్] సమరేంద్ర కుంబి [జనతా పార్టీ] ఎంధ సీతపతి [కాంగ్రెస్ –యు] ఉన్నారు.

శ్రీ పట్నాయక్, శ్రీమతి సతపతిగార్లు మాజీ ముఖ్యమంత్రులు కూడా. రంగములో ఉన్నమాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. నాయక్ ఆచార్య [కాంగ్రెస్. యు.]

పి. పి. ఐ. కి మద్దతుగా కాంగ్రెస్ (యు) ఉపసంహరణ

ఒరిస్సాలోని రాకత్ పూర్, చేద్వార్ అసెంబ్లీ నియోజక వర్గాలలో సి.పి.ఐ. అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ [యు] అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బృందావన్ పాత్రా విలేకరులకు తెలియజేశారు.

ఎన్నికల తర్వాత తమ పార్టీ సి.పి.ఐ. [illegible] వామపక్ష [illegible] ఎన్నికల [illegible] ఎన్నికలు [illegible] ఎన్నికల ప్రచారం [illegible] ఎన్నికల ప్రచారం చేస్తారు.

కటార్ వలస వెళ్ళిన భారతీయుల సమస్య: అధికారి వివరణ

న్యూఢిల్లీ, మే 9 : కటార్‌లో భారత సంతతి వలస వెళ్లినవారి ప్రయోజనాలను పరిరక్షించటానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా దోహాలోని భారత దౌత్య కార్యాలయానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

ఈ విషయం వెల్లడించిన అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు. అక్రమంగా వలస వచ్చిన వారికి వ్యతిరేకంగా చర్యలను కొద్ది రోజుల క్రిందట అరంభించిన సందర్భంలో కనీసం సుమారు 280 మంది భారతీయులను నిర్బంధంలోకి తీసుకొనినట్లు వచ్చిన వార్తల గురించి అడగ్గా అధికార ప్రతినిధి పై విధంగా వివరించారు.

కటార్ వలస వెళ్ళిన భారతీయులకు ఇబ్బంది కలగకుండా చూడవలసిందిగా అక్కడి భారతీయ దౌత్య వ్యవహారాలకు సూచించడం జరిగిందని ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఇటీవల కటార్ అధికారులు ఉసయా దక్షిణ ఆసియాలోని వివిధ దేశాల నుంచి అక్రమంగా ప్రజలు అక్కడికి వలస రావటం గమనించారనీ అక్కడి ప్రభుత్వ గానీ అధికారులగల ఇతర సంస్థలు గానీ ప్రత్యేకంగా అనుమతించని కార్మికులు కతార్‌లోనికి ప్రవేశించడానికి అవు చేయుటకు కటార్ ప్రభుత్వం వలస సంబంధమైన చట్టాలను మరింత దృఢంగా అమలు చేయగానికి ఉద్యుక్తమయిందని వివరించారు. ఈ సందర్భంలో భారత్ పాకిస్తాన్, ఇరాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన ప్రజలు నిర్బంధంలోకి తీసుకోబడ్డారు కాని వారు ప్రవేశించగానికి ప్రయత్నంలో బాధ్యత ఎవ్వరిదనేవారు ఇచ్చిన హామీ ఆధారంగా చాలామందిని విడుదల చేసారుఅనిభారతఅధికార ప్రతినిధిఒకరుతెలిపారు.

హౌరా-మద్రాసు జనతా రద్దు

కలకత్తా, మే 9 : లోకో డ్రయివర్లలో ఒక వర్గం వారు ఆకస్మికంగా సమ్మె ప్రారంభించడంలో ఖుర్దారోడ్ డివిజన్‌లకి రైళ్లు రాకపోకలకు నేడు విరామం కలిగిందని ఆగ్నేయ రైల్వే ప్రతినిధి ఇక్కడ తెలియజేశారు.

203 హావుర-పూరీ ప్యాసెంజరు, 9—అప్ జనతా ఎక్స్‌ప్రెస్, 37 అప్ హావుడా—మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ నేడు రద్దు అయినాయి.

హిమాచల్ మంత్రివర్గం విస్తరణ

సిమ్లా, మే 9 : హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌లాల్ తన మంత్రి వర్గాన్ని విస్తరించారు. కొత్తగా నల్గురు కేబినెట్ మంత్రులను ఇద్దరు సహాయ మంత్రులను ప్రకటించారు. గవర్నర్ శ్రీ లయనుద్దీన్ అహమ్మద్‌ఖాన్ నేటి ఉదయం రాజభవనంలో కొత్త మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

కొత్త కేబినెట్ మంత్రులు పేర్లిని : శ్రీ సుక్‌రామ్, శ్రీ గురుసింగ్, శ్రీ సత్‌మహాజన్, శ్రీ రణజిత్ సింగ్, సహాయ మంత్రుల పేర్లిని : శ్రీ సంత్‌రామ్ శర్మ, శ్రీ తుల్సీదాస్.

జూలై 1 నుంచి కౌలుదారీ చట్టం అమలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 9: 1974 ఆంధ్రప్రదేశ్ కవులుదారీ చట్టాన్ని 1980 జూలై 1వ తేదీనుంచి అమలు పరచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జరిగిన మంత్రివర్గం సమావేశం తర్వాత ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కవులుదారులకు రక్షణ కల్పించబడడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ చట్టం చాలా కాలంగా నిష్ప్రయోజనంగా ఏడి వుంది. భూమి [illegible] తొలగింపును గురించి ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి, భూమి రిజిస్ట్రేషన్ నిర్వహణ ప్రభావం, స్టాంపింగ్ చట్టం అమలు, పన్నుల వసూలు విధానం, నీటి తీరువ, ఇతర రాష్ట్రాలలో విధానాలను పరిశీలించేందుకు తొమ్మిది మంది మంత్రులతో ఒకఉప సంఘం నియమించబడిందని చెప్పారు. ఈ ఉప సంఘానికి ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వుంటారు.

భూమిశిస్తు తొలగింపునకు సంబంధించి ప్రభుత్వ కార్యదర్శులతో నియమించబడిన ఒక సంఘం తమ నివేదికను సమర్పించినదని, పై సమస్యలను అంతా పరిశీలించేందుకు మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించామని ముఖ్యమంత్రి చెప్పారు.

గోదావరి బరాజ్ క్రింద ఆయకట్టు రైతుల నుంచి గతంలో నిర్ణయించినట్టు రూ. అయిదు కోట్లకు బదులు రు. 15 కోట్లు వసూలు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. మొదట్లో బరాజ్ నిర్మాణం ఖర్చు రూ. 26 29 కోట్లు కాగలదని అంచనా వేయబడిందని, అయితే నిర్మాణ ఖర్చులు పెరగడం వల్ల ఈ బరాజ్ నిర్మాణ వ్యయం ప్రస్తుతం రు. 60 కోట్లు కాగలదని అంచనా వేయబడిందని అన్నారు. ఈ బరాజ్ క్రింద 18 లక్షల ఎకరాల ఆయకట్టు పన్నుల, ముఖ్యమంత్రి తెలిపారు

భూగర్భంలో నీటిమట్టం తగ్గిపోతున్న దృష్ట్యా ప్రకటించబడిన ప్రాంతాలలో నిర్బంధ రహితంగా బావుల తవ్వకాన్ని నిరోధిస్తూ ఒక శాసనాన్ని చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు ఆయన చెప్పారు. అటవీ ఉత్పత్తుల అమ్మకాలపై అయిదు శాతం సూచీ మీద అటవీ అభివృద్ధి నిధి ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది ఈ ఏడాది కనీసం రు 1 కోటి రాగలదని అంచనా వేయబడింది.

అంటరాని తనమును, అటువంటి వర్గాల గృహ నిర్మాణం జాతీయ సమస్యలకు సంబంధించిన సందర్భాలలో ఈ అయిదు రాష్ట్రాలు కలసి చేయడం జరిగిందనిఆయన వివరించారు.

డిల్లీ మున్సిపాలిటీ రద్దుపై రిట్ దరఖాస్తుల ప్రోసివేత

న్యూఢిల్లీ, మే 9 : న్యూఢిల్లీ పురపాలక సంఘం రద్దును సవాలు చేస్తూ వచ్చిన రెండు పిటిషన్లను ఢిల్లీహైకోర్టు ఫుల్ బెంచి నేడు ప్రోసివుచ్చింది.

దీనిపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనడానికి పిటిషనర్లు దరఖాస్తుదారులలో ఒకరు చేసిన కోరికను విజ్ఞప్తిని న్యాయస్థానం ప్రోసివుచ్చింది.

న్యూఢిల్లీ నగరపాలకలో రెప్రెసెంటేషన్ గవర్నరు శ్రీ జగ్‌మోహన్ ఢిల్లీ పాలన చట్టం ప్రకారం తమ నిర్ణయాధికారం ప్రకారం వ్యవహరించారని న్యాయమూర్తులు ఏ గ్రీవాభిప్రాయం వ్యక్తం చేశారు.

గవర్నరు ఎక్సిక్యూటివ్ కౌన్సిల్‌ను సంప్రదించాలన్నది మార్గదర్శకమేగాని, విధి విహితము కాదని వారన్నారు.

ఢిల్లీ పురపాలక సంఘం రద్దులో చట్ట సంబంధంగాగాని, వాస్తవంగాగాని దుర్నీతిగాని అధికార దుర్వినియోగంగాని లేదని వారభిప్రాయపడ్డారు.

న్యాయపీఠంలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై ఎస్ దేశపాండే న్యాయమూర్తులు శ్రీ ప్రకాశ్‌నారాయణ్, శ్రీ సుల్తాన్‌సింగ్ శ్రీ హరీశ్‌చంద్ర శ్రీ బి. ఎన్. కృపాల్ ఉన్నారు. ఈ రద్దువల్ల పిటిషనర్లకు అన్యాయమేమీ జరగలేదని వారన్నారు.

నవంబర్ 17న ఫుల్ బెంచి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న శ్రీ ఆర్. ఎస్. బాలీజీకి రిట్ పిటిషనును అనుమతించింది

ఏప్రిల్ 9వ తేదీ గురువారం న్యాయమూర్తులు న్యాయపీఠం కౌన్సిలర్‌గా ఉన్న శ్రీ శాంతిభూషణ్ రిట్ పిటిషనును అనుమతించింది

8 రోజుల వాదన తర్వాత నేడు రెండు పిటిషన్లు ప్రోసివేయబడ్డాయి.

సైకిళ్లపై జాతీయ జనతా ప్రచారం: శాఖలకు నానాజీ సూచన

న్యూఢిల్లీ, మే 9 : 9 రాష్ట్రాల్లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రధానంగా సైకిళ్లపై ఎన్నికల ప్రచారోద్యమం జరుపుతుంది.

పార్టీప్రచార కన్వీనర్ శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ రాష్ట్ర శాఖలకు పంపిన సర్క్యులర్‌లో ప్రతి నియోజకవర్గంలో ఒక జీపు మాత్రమే వాడాలని సూచించారు.

మంచినీరు, ఆహార ధాన్యాల రవాణా, వ్యవసాయ పనులకు డీసెల్, చవకగా చాలిన స్థితిలో అంతకన్నా ఎక్కువగా జీపులు వాడడం అనైతికం అని ఆయన అన్నారు.

హువాను బ్రెజ్నేవ్ కలుసుకోని స్థితి

బెల్గ్రేడ్, మే 9 : సోవియట్ అధినేత బ్రెజ్నేవ్ నిన్న యుగోస్లావియా అధ్యక్షుడు టిటోతో సంయుక్తకార్యక్రమాలు తర్వాత హువాను ఎరిగి వెళ్లిపోయారు. చైనా ప్రధాని హువాను కలుసుకోవాలన్న ఆకాంక్షను అయిన తిరస్కరించినట్లు కనిపిస్తున్నది.

కీర్తిశేషులు టిటోకు జోహార్లర్పించే కార్యక్రమం జరుగుతున్నప్పుడు విదేశీయులు కూర్చున్న మొదటి వరుసలో శ్రీ హువా శ్రీ బ్రెజ్నేవ్ కేవలం కొద్ది గజాలు ఎడంగా కూర్చున్నప్పటికీ, వారుభయులూ కనీసం శిరచాలనంలో పలకరించుకున్న సూచనలుకూడా లేవు

—:o:—

మరణ దండన విధింపు రాజ్యాంగ సమ్మతమే : సుప్రీం కోర్టు స్పష్టోక్తి

న్యూఢిల్లీ, మే 9 : మరణదండన రాజ్యాంగ సమ్మతమేనని నేడు సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

బదుగురు న్యాయమూర్తులతో ఏర్పడిన న్యాయాసనం 4—1 మెజారిటీతో ఇండియన్ పీనల్ కోడ్‌లోని 302వ సెక్షను క్రింద మరణదండన విధించు చట్ట సమ్మతము, రాజ్యాంగ సమ్మతమని స్పష్టం చేసింది.

అయితే అందలి ఒక న్యాయమూర్తి శ్రీ పి. ఎస్. భగవతి మాత్రం ఆ సెక్షను క్రింద మరణ దండన రాజ్యాంగ వ్యతిరేకమని తమ అసమ్మతి తీర్పులో వ్రాశారు.

శ్రీ భగవతి తమ అభిప్రాయాన్ని వివరించి అందుకు కారణాలు అనంతరం వివరిస్తామన్నారు.

మరణదండన రాజ్యాంగ సమ్మతమని తీర్పు చెప్పిన వారిలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి.వై. చంద్రచూడ్ న్యాయమూర్తులు శ్రీ ఆర్. ఎస్. సర్కారియా, శ్రీ ఎ. సి. గుప్తా, శ్రీ ఎస్. ఎస్ అంబ్రాలియా ఉన్నారు.

122 పుటలున్న ఆ తీర్పును న్యాయమూర్తి శ్రీ సర్కారియా ప్రకటించారు ఐ.పి.సి. 302 సెక్షనులోని మరణ దండన అధికారం, 1973 క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లోని 354[3] సెక్షనులోని మరణ దండన విధానము రాజ్యాంగ సమ్మతము కాదంటూ వచ్చిన పాలు ఆ తీర్పులో త్రోసి పుచ్చబడింది.

శ్రీయుతులు బచన్‌సింగ్ మాన్‌సింగ్, సునీల్ బత్రా, మధుసింగ్, కర్తార్‌సింగ్ మరణ దండన విధింపును సవాలు చేస్తూ పెట్టుకున్న పిటిషన్లను, విజ్ఞప్తులను త్రోసి పుచ్చుతూ సుప్రీం కోర్టు పై విధంగా తీర్పు ఇచ్చింది.

మరణదండనను వాయిదా వేయడానికి, తగ్గించేందుకు, క్షమించేందుకు రాష్ట్రపతి, గవర్నర్లకు రాజ్యాంగంలో ఎంతగా అధికారాలిచ్చబడినా, శిక్ష పడిన వారికి సుప్రీం కోర్టుకు అపీలు చేసుకునే అధికారం ఇవ్వబడినప్పటికీ — మరణదండన అధికారం లన్నాయమని గాని, క్రూరమని, గాని అసాధారణ శిక్ష అని గాని ఆదేశించు నీలు లేదని కోర్టు స్పష్టం చేసింది.

రాజ్యాంగంలో పై ఆదేశాలు కల్పించే సంత మాత్రాన, రాజ్యాంగ రచయితలు హంతకులకు మరణ దండన విధించడాన్ని లేదా ఉరితీత ద్వారా దానిని అమలు చేయడాన్ని — రాజ్యాంగ భూమికలో ప్రస్తావింపబడిన వ్యక్తి గౌరవానికి భంగకరమని భావించారని అనేందుకు ఆధారం లేదని కూడా ఆ తీర్పులో స్పష్టం చేయబడింది.

నేరస్థులకి మరణ దండన విధించడం రాజ్యాంగ సమ్మతమని ఎత్తుగడ ధిక్కారంకాదని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది

ఏప్రిల్ 9వ తేదీ గురువారం రాజ్యాంగపు 14, 19, 21 అధికరణలలో న్యాయం విహితత్వం అనే సూత్రం దాగి వుంటుందని అందు వల్ల రాజ్యాంగపు 21 వ అధికరణ పరుపబడ్డ దానికి, ఇ. పి. సి. ఆర్. పి.సి. లలో పొందు పరుపబడిన దానికి అతిరిక్తం కాదు. ఏడింటికి మించని ఘోర నేరాలకు ప్రత్యామ్నాయ శిక్షగా మాత్రమే మరణ దండన అనేది పీనల్ కోడ్‌లో విధించబడింది. అంతర్జాతీయ వప్పందాల భావన ప్రకారం సి.ఆర్.పి.సి. లోని 354[3]వ సెక్షనులో మరణదండన పరిధి ఇంకా తగ్గించబడింది. అని కూడా న్యాయమూర్తులు వివరించారు.

భారత దేశపు పీనల్ చట్టాలు — శంకాస్పద భాగాలు, వాని అమలులో సహేతుకంగా అంతర్జాతీయ నిబంధనకు అనుగుణంచేసిన న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

శ్రీ భగవతి ప్రత్యేక అభిప్రాయం

న్యాయమూర్తి శ్రీ భగవతి మెజారిటీ తీర్పులో విభేదిస్తూ — యా జ్ఞ ఇక్షకు ప్రత్యామ్నాయంగా మరణదండనవిధించడం అనే మేరకు ఐ.పి.సి. 302 వ సెక్షన్ రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

మరణ దండన ద్వారా ప్రాణమును తీసి వేయడాన్ని ఎప్పుడు అవసరం చేయవచ్చునో మార్గనిర్దేశక సూత్రము లేని పొందుపరుపబడనందున ఐ.పి.సి. 302 వ సెక్షను రాజ్యాంగంలోని 14, 21 అధికరణలకు విరుద్ధమని న్యాయమూర్తి శ్రీ భగవతి తమ అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఖండాంతర వేధి ప్రయోగం: చైనా సమాయత్తం

టోక్యో, మే 9: దక్షిణ పసిఫిక్ ప్రాంతంలో త్వరలో తాను ఖండాంతర వేధి [ఐ.సి.బి.ఎం.] ప్రయోగాన్ని జరపనున్నట్లు చైనా జపాన్‌కు వర్తమానం పంపినట్లు ఎబిసి న్యూస్ హోరాత్ర వార్తల వారు నేడిక్కడ వెల్లడించారు.

ఈ ప్రయోగం గురించి ఆస్ట్రేలియా న్యూజిలాండ్ ప్రభుత్వాలకు కూడా చైనా తెలియజరచిందన్న వార్తల పై ఆ వర్గాల వారు వ్యాఖ్యానిస్తూ ఐ.సి.బి.ఎం.రాకెట్ అభివృద్ధిలో చైనా ఇంకా లక్ష్యదిశలోనే వున్నట్టు తాము భావిస్తున్నామన్నారు.

సైనిక ప్రయోజనాల రీత్యా చూసినట్లయితే, ఈ ఖండాంతర వేధి ప్రయోగం ప్రమాదం పెద్దగావుంటుందనుకోవడంతేదని వారు అన్నారు. ఇదిలా వుండగా వచ్చిన పసిఫిక్ ప్రాంతానికి చైనా ఒక సర్వే నౌకను పంపినట్లు జపానీస్ రక్షణ సంస్థ ధృవీకరించింది.

పొగాకు కంపెనీలలో బాలింతలకు ఆరోగ్యశిక్షణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 9 : శ్రామిక విద్యాపీఠం వారు ఇక్కడి ఐ. ఎల్. టి. డి. కంపెనీ లో బాలింత కార్మికులకు ఆరోగ్య శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. మే ఐదవ తేదీన ప్రారంభమైన ఈ శిబిరం 17వ తేదీ వరకు కొనసాగుతుంది.

ఆరోగ్యం, పరిశుభ్రత, బిడ్డల సంరక్షణ, వ్యాధి నిరోధం, పౌష్టికాహారం, కుటుంబ నియంత్రణ మొదలైన అంశాలు స్త్రీ కార్మికులకు బోధించబడుతున్నవి.

ప్రారంభోత్సవ సభకు ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ మోహన్ రాసిసుందరరావు, అధ్యక్షత ఏహించారు. శ్రామిక విద్యాపీఠం డైరెక్టర్ శ్రీ కె వెంకటేశ్వరరావు ఇటువంటి తరగతులు కార్మికులకు చైతన్యవంతులను చేయగలవన్నారు.

వియత్నాం కాందిశీకులకు సముద్రపు దొంగల బెడద

కొలంబోపూర్, మే 9 : వియత్నాంనుంచి పారిపోతున్న కాందిశీకులల్లో సందర్భమందిని దోచుకున్న సముద్రపు దొంగల బెడద పరిష్కరించడానికి బహుళరాజ్య సమితి కాందిశీకుల వ్యవహారాల హై కమిషనర్ ఆగ్నెయాసియా దేశం లోప్రచారమును అర్థించారు.

ఈ ఏడాది వియత్నాంనుంచి పారిపోయి సముద్రం మీదుగా వివిధ దేశాలు చేరుకున్న వారిలో దాదాపు సగంమంది సముద్రపు దొంగలకు బిక్కారని, అనేక వందలు కాందిశీకులను హత్య, మానభంగం, దోపిడీ చేశారని హై కమిషనర్ అధికారులు తెలిపారు.

ఈ దొంగలు ప్రయాణం చేసిన నౌకల వివరాలుగాని, ఛిద్రతంగా పలాసా ప్రదేశంలో ఇవి జరిగిందని రాని కాందిశీకులు చెప్పలేక అంచనా.

పోయిరందున, వారిని పట్టు, కోలేకపోతున్నారు, అన్నారు,

మలేసియా—థాయ్‌లాండ్ సముద్ర జిల్లాల్లోనే ఈ దోపిడి జరుగుతున్నదని, దొంగలు ప్రయాణించిన పడవలు థాయ్‌లాండ్‌కు చెందినట్లు అనుమానిస్తున్నారని వారు వివరించారు.

మలేసియాలో తాత్కాలికంగా నివసిస్తున్న 24 వేల మంది వియత్నాం కాందిశీకుల అవసరాలు చూసేందుకు మలేసియా రెడ్‌క్రాస్ సొసైటీకి 70 లక్షల డాలర్లు పై కమిషనర్ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం ఈ ఏడాదికి మలేసియాలని కాందిశీకుల అవసరాలకు రెండు కోట్ల డాలర్లు ఖర్చవుతాయని అంచనా.

విజయవాడలో

నేటి సినిమాలు

ఆలంకారి	—	[illegible]
అపూర్వ	—	[illegible]
శ్రీధర	—	[illegible]
11.30 గం.	—	[illegible]
[illegible]		[illegible]
11.00గం.	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]		[illegible]
11.0	—	[illegible]
[illegible]	—	[illegible]
11.30	—	[illegible]
[illegible]	—	[illegible]
మారుతి	—	[illegible]
[illegible]	—	[illegible]
11.30	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
11.30గం	—	[illegible]
[illegible]	—	[illegible]
11.30గం	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
11.30గం	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]	—	[illegible]
[illegible]

గంటల పంచాంగం

శ్రీ క్రోధినామ సం. వైశాఖ శు. దశమి: 1988వ సం. మే 10 మంగళవారం సూ: ఉ. దశమి: 9.07, నా. 9.10, నక్ష వర్జ్యం: 6.25 వరకు.

1988వ సం. మే 11 బుధవారం అది: బ. ఏకాదశి ఉ. 6.18, ఉ.భా: సా. 6,05, ఉ. వర్జ్యం: 5.53 మొదలు 7.20 వరకు.

శివలెంక శంభుప్రసాద్

అపాదకుడు

1938 1972

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియమగునవి సానంబునకగు దా
నొరులకు నవి పేయకునికి
పరాయణము పరమధర్మపదములకెల్లన్
(నన్నయభారతము)

శ్రీ ధాత్రీనామ సం. వైశాఖ బ. దశమి: శనివారం

ఆర్థికాభివృద్ధికి గట్టి చర్యలు

—:o:—

భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య సమావేశాలు కొన్నిటిలో ముఖ్యమయిన ప్రకటనలు వెలువడుతూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వంవారు కొన్ని గట్టి చర్యలు తీసుకొనవచ్చునని ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి సమాఖ్యయొక్క సభలో మూడవ వార్షిక సమావేశంలో అన్నారు. దేశంలోని ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచటానికే ఈ చర్యలు తీసుకొనటం జరుగుతుందనీ, వాణిజ్య రంగంలోని వారు వీటిని స్వీకరించటానికి సిద్ధంగా ఉండాలనీ ఆమె అన్నారు ఎప్పటిలాగే శ్రీమతి గాంధి ఆర్థిక వ్యవస్థ కుంటుపడటానికి ఇతరుల పరిపాలన అని నిందించారు జనతా, లోకదళం వారి పరిపాలనలో జరిగిన దానినంతా అంతకు ముందు ఆమె అధికారంలో జరిగిన దానితోపోల్చిచూసినట్టయితే ఆమె ఆరోపణలో నిలిచే అంశాలు అంతగాఉండవు. కాని, రాజకీయ ప్రచారంలో ఇటువంటి ఆరోపణలు సామాన్యం అయిపోయాయి. ప్రభుత్వం వారు ఇంతకి మునుపు తీసుకున్న గట్టి చర్యల ఫలితాలు ఏమిటో స్పష్టంగా చెప్పటంకష్టం ఎదురు చూసిన ఫలితాలు రాకపోయినప్పుడు మాత్రం కొందరి మీద ఎవరిమీదనో బాధ్యత మోపటం రాజకీయ నాయకులు చేసేపనే ఉత్పత్తి, ధరల పరిస్థితి బాగా ఉందని ఎవరూ అనలేరు. ప్రభుత్వం అన్నిరకాల బాధ్యత లని తీసుకుని, అన్నిరకాల వర్గాల వారినీ సంతృప్తి పరచటం తేలిక పనికాదు. నిరంకుశ పరిపాలన కూడా అన్ని సమస్యలకి పనికి వచ్చే పరిష్కారం కాదు. సమాఖ్య అధ్యక్షుడు అభివృద్ధి పెరుగుదల ఏడు శాతం కన్నా అధికంగా ఉండాలంటే కేంద్ర ఆర్థికమంత్రి అది కష్టసాధ్యం అని సూచించారు. అధికారంలో ఉన్నవారు చేస్తున్న వివిధ ప్రకటనలని బట్టి వారికి కూడా ఒక స్థిరమయిన పథకం ఏదీ లేదని ఊహించవచ్చు ప్రభుత్వాన్ని నిర్వహించే వారు తమ పేరుని పెంచుకునేందుకు తీసుకున్న చర్యలు ఏవీ అంతగా ఫలించలేదని అనక తప్పటంలేదు పాత మూసలోనే మరికొన్ని గట్టి చర్యలు తీసుకుని శ్రీమతి గాంధి కొంత వ్యవధి సంపాదించుకొనగలరు కాని దేశాన్ని పీడించే సమస్యల పరిష్కారం మాత్రం వెనుకబడుతు దని భావించటంలో తప్పులేదు కొత్త రకం విధానాలు ఏవయినా రూపొంది, సామాన్య జనాన్ని పీడించే సమస్యలు కొన్ని తగ్గిపోతే సంతోషించని వారు ఉండరు.

జెయిల్ సింగ్ విశ్వాసం

అసెంబ్లీ ఎన్నికలలో ఇం. కా. కు పూర్తి మెజారిటీ

జలంధర్, మే 9: మొత్తం 9 రాష్ట్రాలలో శాసనసభలకు జరుగనున్న ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో విజయాన్ని సాధించగలదని కేంద్ర హోంమంత్రి శ్రీ జెయిల్‌సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ జెయిల్‌సింగ్ విశేషాలలో మాట్లాడుతూ ప్రతిపక్షాలకు ఎలాంటి కార్యక్రమాలు లేవని, పూర్తిగా నిరాశపోయివున్నవని అన్నారు. అకాలీ, సి.పి.ఐ., సి.పి.ఎం మధ్య కుదిరిన అతుకులబొంత చాత్తు రాష్ట్రంలో నీతి బాహ్యమయిన రాజకీయాలకు చక్కటి ఉదాహరణ అని ఆయన తెలిపారు. పూర్తిగా మత సంస్థ అయిన అకాలీదళ్‌కు తమస్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలకోసం ప్రగతి శీలరక్షిగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రకటించుకొన్నాయని ఆయన విమర్శించారు

—:o:—

అమెరికా ఏదేశాంగ మంత్రిగా మస్కీ ప్రమాణస్వీకారం

వాషింగటన్, మే 9 : అమెరికా విదేశాంగ మంత్రి ఎడ్మండ్ మస్కీ నిన్న వైట్ హౌస్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ అనేక మంది అతిథులు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు.

ఆడి దొరతనంలో విద్యల అభివృద్ధి తాము కృషి చేస్తానని, అమెరికన్ లక్ష్యాల సాధనకు ప్రయత్నిస్తానని శ్రీ మస్కీ చెప్పారు,

చైనా బాటతో సంబంధాలు - హువా

(1 వ పేజీ తరువాయి)

గుంటి శ్రీ హువా ప్రసాదించారు. దేశాలన్నీ ఒకటిగా నిర్మించుకోవడానికి, ప్రపంచ వ్యవహారాలు అందు పాత్రను నిర్వహించుటకోసం ఆయన ప్రభుత్వం అవసరమని, శ్రీ హువా పేర్కొన్నారు.

యుగోస్లావియాను అధునికంగా లేక్కి కుంటుపడటానికి ఇతరుల పరిపాలన అని నిందించారు జనతా, లోకదళం వారి పరిపాలనలో జరిగిన దానినంతా అంతకు ముందు ఆమె అధికారంలో జరిగిన దానితోపోల్చిచూసినట్టయితే ఆమె ఆరోపణలో నిలిచే అంశాలు అంతగాఉండవు. కాని, రాజకీయ ప్రచారంలో ఇటువంటి ఆరోపణలు సామాన్యం అయిపోయాయి. ప్రభుత్వం వారు ఇంతకి మునుపు తీసుకున్న గట్టి చర్యల ఫలితాలు ఏమిటో స్పష్టంగా చెప్పటంకష్టం ఎదురు చూసిన ఫలితాలు రాకపోయినప్పుడు మాత్రం కొందరి మీద ఎవరిమీదనో బాధ్యత మోపటం రాజకీయ నాయకులు చేసేపనే ఉత్పత్తి, ధరల పరిస్థితి బాగా ఉందని ఎవరూ అనలేరు. ప్రభుత్వం అన్నిరకాల బాధ్యత లని తీసుకుని, అన్నిరకాల వర్గాల వారినీ సంతృప్తి పరచటం తేలిక పనికాదు. నిరంకుశ పరిపాలన కూడా అన్ని సమస్యలకి పనికి వచ్చే పరిష్కారం కాదు. సమాఖ్య అధ్యక్షుడు అభివృద్ధి పెరుగుదల ఏడు శాతం కన్నా అధికంగా ఉండాలంటే కేంద్ర ఆర్థికమంత్రి అది కష్టసాధ్యం అని సూచించారు. అధికారంలో ఉన్నవారు చేస్తున్న వివిధ ప్రకటనలని బట్టి వారికి కూడా ఒక స్థిరమయిన పథకం ఏదీ లేదని ఊహించవచ్చు ప్రభుత్వాన్ని నిర్వహించే వారు తమ పేరుని పెంచుకునేందుకు తీసుకున్న చర్యలు ఏవీ అంతగా ఫలించలేదని అనక తప్పటంలేదు పాత మూసలోనే మరికొన్ని గట్టి చర్యలు తీసుకుని శ్రీమతి గాంధి కొంత వ్యవధి సంపాదించుకొనగలరు కాని దేశాన్ని పీడించే సమస్యల పరిష్కారం మాత్రం వెనుకబడుతు దని భావించటంలో తప్పులేదు కొత్త రకం విధానాలు ఏవయినా రూపొంది, సామాన్య జనాన్ని పీడించే సమస్యలు కొన్ని తగ్గిపోతే సంతోషించని వారు ఉండరు.

మద్రాస్ మార్కెట్

మద్రాసు, మే 9 :	
వేరుసెనగపప్పు	345—0
వేరుసెనగనూనె రెడి క్విం.	930—00
అముదం పప్పులోనూనె వేరుసెనగ	10—00
నూనె చిల్లరధర కిలో	
పప్పులో 16.5కి దబ్బా అమ్మకం	
	190—195
రిఫైండ్ వేరుసెనగనూనె	177—180
పామోలిన్	960—00
అముదం క్విం. మద్రాసు	700—00
గోడవున్ పప్పు	116—117
కొబ్బరి నూనె దబ్బా	276—00
చిల్లర ధర	17—00
పప్పులనూనె	1390—000
ఆగ్ మార్కు	240—00
చిల్లర ధర 20 కి. బస్తా	15—50
వేరుసెనగనూనె చిక్కి	93—00
పంచదార	575—577
మద్రాసు కోడిగ్రుడ్లు డజను	4—20
బార్ సిల్వర్	2470—00
లోకల్ సిల్వర్	2470—00
రిటైల్	25—20
ఒంగోలు	1435—00
22 క్యారెట్ బంగారం	132—75

వెండి బంగారం ధరలు

బొంబాయి మార్కెట్ :

ఒంగోలు	1365—00
వెండి	2340—00

కలకత్తా మార్కెట్లు

వెండి	2400—00

దిద్దడానికి శ్రీ టిటో చేసిన కృషిని, నిరుద్యోగంలో అయన పోషించిన పాత్రను ఉదహరించి నాయకులు ప్రస్తుతించారు.

నిబంధోద్యమంలో రొపాలుండ మ్యాచ్చు, కాని తృతీయ ప్రపంచ దేశాలకు దానిని ఎన్నో ఆశలున్నాయని శ్రీ హువా అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమానికి మద్దతు కొనసాగించడానికి చైనా సిద్ధంగా ఉన్నదని ఆయన చెప్పారు.

విజయవాడ 'ఆటోనగర్' - 'ఇండస్ట్రియల్ ఎస్టేట్'

విజయవాడ ఆటోనగర్‌లో మోటారు స్పేర్ పార్ట్స్ విక్రయించే ఒక వీధి

కనకదుర్గా ఆలయం విజయవాడ విశిష్టతను ప్రముఖంగా చాటి చెబుతాయి. విజయవాడ నగరమును సుందర నగరంగా తీర్చిదిద్దాలని పురపాలకసంఘం అధికారులు, అధికారులు, స్థానిక రాజకీయ నాయకుల ప్రధాన ఉద్దేశ్యము.

1966వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో 275.68 ఎకరాల భూమిని సేకరించింది. ఈ స్థలంలో పరిశ్రమలు, ఆటోమొబైల్ సంస్థలు నెలకొన్నాయి. ఈ ప్రాంతాన్ని ఆటోనగర్— ఇండస్ట్రియల్ ఎస్టేటుగా నామకరణం చేసింది. సకల వసతులు కలిగిన ఆటోనగర్ విజయవాడ నగరానికి తీర్చిదిద్దారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ (పారిశ్రామిక వాడ) ఏర్పాటు స్థాపించింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 10 శాతం టాక్సులు వసూల ధనమును కేటాయించింది. రాష్ట్ర ఏర్పడిన ఎన్నికల నైపుణ్యాలు, పరిశ్రమ, పరిశ్రమ, గుంటూరు, విజయవాడ ప్రాంతములో కలిపి ప్రస్తుతం ఎనిమిదివేలకు పైగా ఇండస్ట్రియల్ యూనిట్లు ఉన్నవి. ఆటోనగర్— ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ నిర్వహణా విభాగములో కలదు.

275 ఎకరాల 68 సెంట్లు విస్తీర్ణం గల విజయవాడ ఆటోనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను మూడు భాగాలుగా విభజించారు. రెండు భాగాలలో వెల్డింగ్, పెయింటర్స్, టైర్స్, ఆటోమొబైల్, స్పేర్ పార్టు షాపులు, టైర్స్— రీట్రేడింగ్ కంపెనీస్ మొదలగు సంస్థలు కలవు. మూడవ విభాగంలో మోటారు వాహనాల రిపేరు, తయారు చేయుటకుగాను 12 షెడ్లు కలవు ఈ షెడ్ల నిర్మాణానికి గాను కార్పొరేషన్ రు. 1,12,00,000 టుంది. చదరపు గజం రేటు 25 రూపాయలు. 500 చదరపు గజాల ప్లాటు విలువ 12,500 రూపాయలు. ఈ మొత్తంలో మొదట 50 శాతం తరువాత ఆరు నెలలకు 50 శాతం డబ్బు చెల్లించాలి. తరువాత కట్టవలసిన 50 శాతం డబ్బు ఆరు నెలలకుగాను చెల్లించకపోయినచో కార్పొరేషన్ 12 శాతం వడ్డీ వేయబడుతుంది.

ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలో అల్యూమినియం ఫ్యాక్టరీ, ఇంజనీరింగ్ వర్క్స్, ప్లాస్టిక్ ఇండస్ట్రీస్— రబ్బర్ టాయ్ ఫైర్స్, మెడిసిన్స్ కంపెనీస్, సాధారణ ప్రజల కొరకు 1020 [illegible] 40 యూనిట్లు [illegible] ఉన్నవి.

ఆటోనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ మొత్తం భూవైశాల్యంలో 20 ఎకరాల స్థలం వేర్హౌసింగ్ కాంప్లెక్సుగా, 10 ఎకరాల స్థలంలో లేడ్స్, పెయింట్స్, నీటి సరఫరా, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలు కలవు. ఇందులో కార్పొరేషన్ ఏడో ఆధ్యాంధ్ర ధన మోదులో ఇంత ఎకరాలో 90 గృహాలు, 9 షెడ్లు, 2 ఆఫీసులు నిర్మించారు. ఒక్కొక్క ప్లాటు విలువ 38,500 రూపాయలు హౌసింగ్ కాంప్లెక్స్‌లో 'మిడిల్ ఇన్‌కమ్' గ్రూప్‌కు చెందిన వ్యక్తులకు 64గృహాలు, లోయర్ ఇన్‌కమ్ గ్రూప్‌కు చెందిన వ్యక్తులకు 108 గృహాలు, ఎకనమిక్ వీకర్ సెక్షన్‌కు సంబంధించిన శ్రామికులకు 232గృహాలు, మొత్తం 404 గృహాల నిర్మించారని కార్పొరేషన్ లక్ష్యం గృహనిర్మాణానికిగాను 30 లక్షల రూపాయలను కేటాయించింది. ఈ గృహాలు ఆటోనగరులో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పనిచేయు శ్రామికులకు ఉద్యోగస్తులకు మాత్రమే విజయవాడ, (ఆటోనగర్‌లోని) 'ఇండస్ట్రియల్ ఎస్టేట్'రాష్ట్రంలోనిఆటోనగరాలలోకెల్లా పెద్దది. ఈనాడు రవాణాకు ఉపయోగపడుతున్న ప్రముఖ వాహనము లారీ. ఈ లారీల రిపేరు ఎక్కువగా విజయవాడ ఆటోనగర్‌లోనేజరుగుతుంటాయి. ఆంధ్ర రాష్ట్రములోనే గాక, బెంగుళూరు, మహారాష్ట్ర, తదితర రాష్ట్రముల నుండి లారీలు విజయవాడ ఆటోనగరుకు వస్తుంటాయి.

బహుముఖాభివృద్ధిని సాధిస్తున్న విజయవాడ వినూత్న నగరముగా వివిధ రాష్ట్రాలలో, దేశాలలో చెప్పుకోదగ్గదిగా తీర్చిదిద్దాలని శ్రమిస్తున్న అధికారులకు అండగా రాష్ట్రప్రభుత్వము ఇటీవల కృష్ణా జిల్లా కలెక్టరుగా శ్రీ ఎ.వి ఎస్. రెడ్డిని నియమించింది. కార్యసాధకుడు, నిస్వార్థుడు. కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎ. వి ఎస్. రెడ్డి విజయవాడ అభివృద్ధికి పాటుపడగలరని ఆశించాలి.

— అన్నపరెడ్డి బాలారెడ్డి.

అరణ్య కాండ

యామిజాల పద్మనాభస్వామి

53 వ సర్గ

వ్యక్తం హిరణ్మయాంస్త్వం హి
సంపత్స్యసి మహామహాన్
సదీం వై తరణిం ఘోరాం
రుధిరవుసునివాహినీమ్ 19

నీకుమరణకాలంసమీపించిందిరామూర్కుడా! నీకు చెట్లుతప్పి సువర్ణమయములుగానూ, స్వచ్ఛమైనదిరక్త ప్రవాహముతో భయంకరమైనవైతరణిలాగాకనిపిస్తూఉంటాయి ఆలోచించుకో!

అసిపత్రవనం చైవ భీమం
పశ్యసిరావణ!

తప్తకాంచన పుష్పాంచ
వైడూర్య ప్రవరచ్ఛదామ్ 20
వ్రక్షసీశాల్మలీం తీక్ష్ణాం
ఆయసైః కంటకైశ్చితాం

నీకు కనిపించే చక్కని తోటలన్నీ అసిపత్రవనాలేఅనుకో. బంగారు పూసినట్టున్నదనుకున్నవి పువ్వులతో, గరుడపక్షల్లాగానిగిలగాడేఆకులతో అంతఅందంగాఉండే బూరుగుచెట్టు నీకళ్లకి ఇనపముళ్ల పొదలాగాకనిపిస్తుంది

సహిత్వమీదృశ్యం కృత్వా
తస్యాశీకం మహోర్మనః 21
ధరితుంశక్ష్య సిబిరం
మ్రియంపశ్యేవ నిర్వ్రణః

ఆమహాత్ముడికి నా భర్తకు కలాటిలప్రియుడైనపని చేసి నువ్వు చిరంజీవివై ఉంటావని అనుకోకు విషం త్రాగినవాడు ఎంతకాలం బ్రతికి ఉంటాడు.

(సశేషం

మనసినిమాలు



విలన్ వీడీలు కాలుస్తాడెందుకు ?

మన తెలుగు సినిమాలో నయాపైసా సంపాదనలేని హీరో సిగరెట్లు, పెట్టెలు పెట్టెలు కాలుస్తాడు. ఆదే విలన్ అయితే ఎంజాయిమెంటులు సంపాదించినా బీడీలు కాలుస్తాడు ఎందుకని

దాసరి నూత్యయ్య, వేమూరు.

పులు మూలంగా ప్రమాదమో సంభవించేదిసరం జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగ వృత్తులలో లోపంలేదు.

కుంభం . విస్తరించే వ్యాపారానికి ప్రణాళిక సిద్ధం చేయుగలరు కావలసిన ధనం సమకూరుతుంది స్వవిషయంలో చేయుమన్న మార్పులు మంచివే ఆరోగ్య లోపంలేదు.

• మీనం . విలువగల వస్తువులు సేకరింపనున్నారు. మంచి వెనుకటాలోచించి చేసే ప్రయత్నాలు లాభదాయకాలు ఆర్థిక లాభము వున్నది చేయుజారిపోయిన వస్తువుల వివరాలు తెలసికొనగలరు. ఒకపేళ అనిమ్యాం కనిపిస్తు.

విద్వాన్ కోటసత్యాంగయ్యశాస్త్రి

మా ఊరి సమస్య

(ఈ క్రింది నా వూరి సమస్య పంపిన వారందరికి ఒక నెల రోజులపాటు ఆంధ్ర పత్రిక పంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ— గోదావరిబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డులపైన మాత్రమే వ్రాసి పంపవలెను.)

యలమంచిలి

కరెంటు లయిసులు వేసారు. గృహాలకి కరెంటు లేదు.

చంద్రమౌళి ప్రభాకరరావు, యల్లమిల్లి, పెద్దాపురం తాలూకా, [తూ. గో.] 533437.

మేడికొండ

5000 వంది జనం కల మా వూరికి గ్రంథాలయం లేదు.

ఎం వి. సుధాకర్, మేడికొండ, నరసాపురం, గడ్డలో తాలూకా, [పశ్చి. గో.].

చింతల పట్టెడ

ఇక్కడ కరెంటు దీపాలు బాగా వెలుగుతు.

ఎ. పి. ఏలుమలై, చింతలపట్టెడ, నరసాపురాంబరకుప్పం [చిత్తూరు]— 517592.

అనకట్టవద్ద ప్రేలుడు: 12 మంది దుర్మరణం

గువా, మే 9 - ఇక్కడకు 125 కి.మీటర్ల దూరంలో ఉన్న రాజఘాట్ వద్ద నిర్మాణంలో ఉన్న అనకట్ట ప్రాంతంలో పెట్రోలు డబ్బాలు, డైనమైట్లు ప్రేలి 12 మంది మరణించారని, వీరిలో కొందరి శరీరం బాగా కాలిందని అక్కడకు వెళ్లిన వారు తెలిపారు. ఈ దుర్ఘటనకు మొత్తం కారణం జరిగింది. మరణించిన వారిలో కంట్రాక్టరు, ఎంపి సూపర్వైజర్లు, ఎస్కవేటర్ ఆపరేటర్లు, ఎస్కవేటర్ కార్మికులు ఉన్నారు. ప్రమాదానికి కారణం తెలియరాలేదు.

మా ఊరి సమస్య

నిర్జీవానికి పోయిందా సవతి పోరు తప్పదా !

[illegible] ఆలోచించి [illegible] ఆలోచనలు [illegible] ఆలోచించి [illegible] ఆలోచనలు [illegible] ఆలోచించి [illegible] ఆలోచనలు [

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

భారత ఆహార సంస్థ

బుక్ స్టాల్ గోదామ్ కాంట్రాక్ట్స్ వారి సి.ఎల్. పొట్టిఆఫీసు హైదరాబాద్—500001 చెందిన Enrg/1[illegible] [illegible]III 80 — ఇంజినీరింగ్ కాంట్రాక్టర్లు నియామకం

ఆంధ్రప్రదేశ్‌లోని పని దిగువ పేర్కొనబడిన పనులను నిర్వహించుటకు సి.పి.డబ్ల్యు.డి. రిజిస్ట్రేషన్ సి.డబ్ల్యు.డి. / స్పెషల్ ఎంప్లాయ్‌మెంట్ పబ్లిక్‌రంగములకు చెందిన, గుర్తింపబడిన తగిన అర్హతలును చెందిన కాంట్రాక్టర్లనుండి వేరు వేరు సీల్డు టెండర్లు — రెండు చెందరులు కోరబడుచున్నవి.

వ.నెం.	పని పేరు	అంచనా విలువ	ధరావతు	పూర్తిచేయు వలసినకాలం
1	2	3	4	5
1.	8 మీ. వ్యాసము 16 మీ. లోతు గల దావిని నిర్మించుట	రూ. పై 79030—67	రూ. 1976	4నెలలు
2.	వంప్‌హౌస్, కోవర్ షెడ్ టాంకు, సంప్ నిర్మాణం, నీటి సరఫరా కోసం పైపులైన్ వేయుట మరియు బావినుండి కంచెవేయుట.	52443—54	1311	4నెలలు

చెందరు ఫారములు [ఇతరులకు మార్చుకొనరాదు] ఒక్కొక్క జతం ఎనిమి రు.15—71 [తిరిగి ఇవ్వబడదు] వంతున రోజును మనిషర్డరు ద్వారా అన్ని పని రోజులలోనూ ఉ. 11 గం సా. 4 గంటల మధ్య తేది 26—5—80 వరకు చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ [సివిల్]III, ఫుడ్ కార్పొరేషన్ వారినుంచి పై అడ్రసులో పొందవచ్చును.

భర్తీ చేసిన చెందర్లను, కవరుపై పని పేరును స్పష్టంగావ్రాసి, పైన [4]న కాలంలో పేర్కొనిన విధంగా ధరావతు సొమ్మును ఏదైన షెడ్యూలు బ్యాంకుపై డిప్యూటీ మేనేజర్ [ఇంజినీరింగ్]ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారి పేర్న తీసుకున్న డిమాండ్ డ్రాఫ్టును జతపరచి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ [సివిల్] III ఫుడ్ కార్పొరేషన్‌వారికి పై అడ్రసుకు తేది 29—5—80 న సా. 3 గంటలకు, ఆ లోపుగానాని అందునట్లు పంపవలెను. పనిరు చెందర్లు అదేరోజు సా.3.30 గంటలకు తెరువబడును. ధరావతు చెల్లించని మరియు షరతులతోకూడిన చెందరులు నిరాకరించబడును.

రిజిస్ట్రేషన్ మరియు ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటును మరియు గత మూడు వంచత్సరముల నుండి నిర్వహించిన పనుల వాటి లిస్టును కలిపి, చెందరుఫారముల కొరకు దాఖలుపరచవలెను.

వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడివాడ

టెండరు నోటీసు

ఆర్ ఓ. పి. నెం 130B/80 తేది 7.5-1980

వ్యవసాయ మార్కెట్ కమిటీ గుడివాడ ఆధీనంలో ఉన్న పామర్రు మార్కెట్ యార్డ్ మరియు గుడ్లవల్లేరు మార్కెట్ యార్డులో ఈ దిగువ నుదహరించిన నిర్మాణములు నిర్మించుటకు వేరు వేరు సీలువేసిన చెందరులు సి. డబ్ల్యు. డి., ఆర్. అండ్ బి., పబ్లిక్ హెల్త్ జిల్లాపరిషత్, మునిసిపాలిటీ మరియు ఎ. పి. ఎస్. ఆర్. టి. సి కార్యాలయములలో రిజిస్టరు కాబడిన కాంట్రాక్టర్లనుండి 9—6—80న తేదీ పాయంత్రం 3 గంటల వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ గుడివాడ కార్యదర్శిగారిచే గాని చేద వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని వ్యవసాయ మార్కెట్ కమిటీ గుడివాడ కార్యాలయములో స్వీకరించబడి, అదే రోజున సాయంత్రం 4 గంటలకు సదరు చెందరులు అప్పుడు హాజరయి ఉండు చెందరుదారులు లేదా వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

వ.నెం.	పనిపేరు	అంచనా వేయబడిన విలువ	ధరావతు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము	చెందరు షెడ్యూలు ఖరీదు [అమ్ముకం పన్నుతోసహా]	కాంట్రాక్ట్ స్వభావం
1	2	3	4	5	6	7
మార్కెట్ యార్డు. పామర్రు :						
1.	గోదాము [100 × 40'] నిర్మాణం. పార్టు సి.	రు. 75000	రు. 1875	2నెలలు	రు. 20	ఎల్.ఎస్
2.	గోదాము [100' × 40'] నిర్మాణం. పార్టు డి	45000	1125	2నెలలు	20	ఎల్ ఎస్
3.	వేయింగ్ షెడ్డు [100' × 40'] నిర్మాణం	64000	1600	1నె	20	ఎల్.ఎస్
4	డ్రయింగ్ స్లాబ్ పాలం [100' × 40'] నిర్మాణం	64000	1600	1నె	20	ఎల్ ఎస్
5.	సీటింగ్ నిర్మాణం నెం 1	12500	63	15రోజులు	6	కె 2
6.	సీటింగ్ నిర్మాణం నెం 2	2500	63	15రోజులు	6	కె 2
7.	గోదాము 100' × 40' పైభాగము ట్యూబులర్ ట్రస్సులు పన్నుట మరియు వెరక్షన్	—	1000	1నె	20	ఎల్.ఎస్
8.	వేయింగు షెడ్డు 100' × 40' పైభాగము ట్యూబులర్ ట్రస్సులు పన్నుట మరియు వెరక్షన్	—	1200	1నె	20	ఎల్.ఎస్
మార్కెట్ యార్డు, గుడవల్లేరు :						
1.	వేయింగ్ షెడ్డు 100' × 40' పైభాగము ట్యూబులర్ ట్రస్సులు పన్నుట మరియు వెరక్షన్	—	1200	1నె	20	ఎల్.ఎస్

1. చెందరు ఫారములు తేదరూన్నులు లేవు. 26—5—80 వరకు ఆఫీసుపనుల దరఖాస్తులు. చెందరు ఫారములు గరిష్ట సగటు రూపమునగాని లేక దీపాండు డ్రాఫ్ట్ [సెక్రటరీ, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, గుడివాడ వారి పేరుతో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గుడివాడలో చెల్లింపబడునట్లు] ద్వారా కాని పంపవలెను సదరు సొమ్ము మిగ్గ వర్తిస్తుంటుంది వారు ఉన్నచోట.
2. చెందరు ఫారములు తేది. 2—6—80 నుండి 3—6—80 వరకు ఉదయము 11 గంటల నుండి సాయంత్రము 4 గంటల వరకు స్వీకరించబడును.
3. చెందరు ఫారములు ఎవ్వరో పొందగోరువారు దరువారు దరఖాస్తురూపాటు ప్రతి బుక్కు రెండు రూపాయలు రూ. 5 అదనముగా పోస్టేజీ నిమిత్తము పంపవలెను. పైన్నుతో పంపిన చెందరు ఫారములు సకాలములో చేరునట్లయిన మార్కెట్ కమిటీకి పెట్టి బాధ్యతలేదు.
4. చెందరు ఫారములు పోస్టు ద్వారా పంపగోరువారు చెందరులు తెరవబడుట నిర్ణయించిన రోజు 1 రోజు ముందుగా చేరునట్లు పంపవలెను. మిగతా వివరములు ఆఫీసు పనివేయు వేళలో తెలుసుకోనవచ్చును.
5. ఏ కారణము చూపకయే ఏ ఒక్క చెందరునైనను లేదా అన్ని చెందర్లను తిరస్కరించుటకు మార్కెట్ కమిటీ, గుడివాడ వర్సస్— ఇన్—చార్జి గారికి అధికారము గలదు.

సూరవరపు లక్ష్మణరావు.
కార్యదర్శి.

వై. వి. కృష్ణారావు విజ్ఞప్తి

మార్కెట్ యార్డు పన్నుల వసూలును ప్రతిఘటించాలి

ఒంగోలు, మే 9: [illegible] పన్నులు [illegible] ఆంధ్రప్రదేశ్ రైతులు [illegible] రైతు సంఘం పిలుపునిచ్చింది. 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీ రామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో కమ్యూనిస్టు పార్టీని కార్యకర్తలు [illegible] తెచ్చిన [illegible] లాభాలు చేసి నిర్మించిన [illegible] ఎన్నికలు [illegible] ఎన్నికలు [illegible] ఎన్నికలు

గుంటూరు నుంచి విజయవాడకు బస్సులో టెలిగ్రాముల చేరవేత!

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, మే 9 : స్థానిక సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసులో టెలిఫోన్ ఎక్స్ఛేంజి లేదు. సిబ్బంది కొరత వల్ల సాధక సామగ్రి కొరత వల్ల టెలిగ్రాములు, ట్రంక్ టెలిఫోనులు ప్రయోగంలో చాలా సమయం జరుగుతున్నట్లు ఈ ప్రతినిధి విచారించగా తెలియవచ్చింది. గుంటూరునుంచి విజయవాడకు ఆర్జెంటు ట్రంక్ టెలిఫోనుకు మోడ్యులు గంటలు వరకు ఉండడం ఈ ప్రతినిధికి సాక్షాత్తూ అనుభవమయి ఉంది. అర్జెంటు కాల్స్ తప్ప ఆర్జెంటు కాల్స్ సాధారణంగా విజయవాడకే అర్జెంటు కాల్స్ గంటకు తక్కువ సమయం లేదు. రద్దీ సమయాలలో ఎన్ని గంటలకు ఫోన్లో బిగవంతుగా కోరుట. సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు చేరవ మార్కెట్ సమీపం ఎన్ని మార్కెట్ మధ్య, లారీలు, బస్సులు రద్దీ వ్యూహంలో చిక్కుకొని ఉండడం వల్ల పోను వినియోగదారులు పడే పాట్లు అ భగవంతునికే ఎరుక. అధికారులకు ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులు విజ్ఞప్తులు చేసుకున్నా ఫలితంలేదు.

సైకిలు స్టాండుకు, మోటారు సైకిలు స్టాండుకు భద్రత కాని, తోడుగా లేదు కాని లేదు, టెలిగ్రాఫ్ సిబ్బంది తమ సైకిళ్ళు పోయాయని, ఒక పత్రికా ప్రతినిధి తమ మోటారు సైకిలును ఎవరో తీసుకొనిపోలా ఉంటే బస్సుకొన్నారని ఈ ప్రతినిధికి చెప్పారు.

ఆదివారాలవాడు, ప్రభుత్వ సెలవు దినాలలో కూడా ట్రంక్ టెలిఫోనులు రావడానికి చాలాచాలా ఆలస్యం అవుతున్నట్లు ఈ ప్రతినిధి ప్రశ్నించగా అధికారులు తమ్మునూ ఉంటుందనే ఉద్దేశ్యంతో వ్యాపారస్తులు వగయాలు సిబ్బందిలో సగం మందిని పోస్టులకు చెప్పారు. వాయిదాలు సిబ్బంది అలసటయిన సిబ్బందిలో సగం ఉంటుంది అని సిబ్బంది మొరపెట్టుకున్నారు.

కాగా స్థానంలో టెలిఫోనులను సంఖ్యలో పెంచారు. కాని విజయవాడ పంపే పట్టణాలలో ట్రంక్ టెలిఫోను లైనులు పెంచక పోగా పంపే సందేశాలు సమయం కొద్ది సేపు తలా ఉన్న నాలుగు లైనులలో రెండు తెగాలి నిమిషాలు వరకు వేచి ఉండవలసి వస్తుంది. ఎన్ని తంతులు వేసినా రద్దు చేయక పోగా ఇంకా ఎంతో వేగ వాటిని తరలించడం సాధ్యం కాలేదు. గుంటూరు నుంచి విజయవాడకు ప్రయాణించే ప్రయాణికులు ఇక్కడ కారణం వాటిని లైనులు రెండు లైనులు తగ్గిపోవడమేనని అంటున్నారు.

అదే గుంటూరు నుంచి విజయవాడకు ఎప్పుడు ఎల్లలకు పంపే టెలిగ్రాముల సంఖ్య చాలా ఎక్కువగా ఉండి, స్థానిక సామగ్రి కొరతవల్ల వాటిని మోర్సింగ్ ద్వారా చాలా ఆలస్యమవుతోందని ఒక ఉద్యోగి ఆర్. టి. సి. ఎక్కువ కష్టాలు ఎక్కలగా విజయవాడ లోపలకు అక్కడి కార్యాలయంలో అందివ్వడం ఒరుగుతున్నట్లు చెప్పబడింది. కనుక ఒకటి గంటలో అయినా విజయవాడకు చెరువులో ఎక్కలకు సంబంధించిన అతి వేగంగా నెట్టవలసిన టెలిగ్రాములకు కూడా ఖచ్చితంగా తరచూ పట్టుతున్నది. అదనపు సౌకర్యాలు సిబ్బందిలో సగం లేదా మూడింట రెండు వంతులు మంది మాత్రమే ఉంటున్నారు.

కాగా టెలిగ్రాములు [సి. టి, ఒ.]లో తీసుకున్న మొదట రసీదుకు ఉపయోగించే ఎస్. సి. ఆర్, యంత్రం ఒకటి ఉంటుంది. దీనితో అయితే కొద్ది నిముషాలలో పని అయి పోతుంది. కాని తరచు ఈ యంత్రం చెడి పోతూ ఉండడంవల్ల గుమాస్తా చేతితో 32 సంతకాలు ఒక్కొక్క టెలిగ్రాముకు చెయ్యవలసి ఉంటుంది. ఇందుకు చాలా నిముషాలు పట్టు తుంది. వర్తకులు కొందరు 20—30 టెలిగ్రాములు కట్టగా తెస్తారు. అతని వెనుక ఒక్క టెలిగ్రాము తెచ్చిన వ్యక్తి ఉంటే కనీసం ముప్పావు గంట వరుసలో నిలబడాలి ఈ దుస్థితిని తొలగించాలని పురజనులు కోరుతున్నారు.

విజయవాడ నుంచి ఏజయవాడకు వారం రోజుల ప్రయాణం!

[illegible], మే 9 : రోజుల తరువాత [illegible] ప్రయాణం [illegible] కార్యాలయ, [illegible] ఎంతో [illegible] ఉంటాయి. కానీ [illegible] దూర ప్రాంతాలకు వెళ్ళ కుండా, [illegible] గుమస్తా ఉంటాయి. కనిష్ఠపక్షం బస్సుడు ఎత్తివేయిన కనీసం రోజులు ప్రయాణం చేసే మీద రోజుల చిరునామాదారులకు అందిన సంఘటన విజయవాడలో జరిగింది.

విజయవాడ పూర్తా నిన్న తిరుగుప్పుడు ఎవ్వరూ విజయవాడ లోటరీ కార్డ నమ్మకానికి ఒక అవ్యక్త పత్రాన్ని స్వీకరించి ఎన్నాడా నిర్మాణం ఏప్రిల్ 29న పోస్టు చేశారు 29న సాధ్యం కాకపోయినా ఏప్రిల్ 30న అయినా అది చేరుతుందని అంది ఉండారు. కాని మే 5న తేదీ ఉదయం అది అందింది. అప్పటికే అవ్యక్త పత్రంతో పేర్కొన్న కార్యక్రమం జరిగిపోయింది.

వరంగల్ కు బృహత్ పథకం : పి. వి. సూచన

హనుమకొండ, మే 9 : నగరంలోని ఇరవై ముఖ్య సమస్యలు పరిష్కరించడానికి లక్షిస్తున్నట్లు ఆ పథకం ఆ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు. ఇదేమీ ఒక సభలో మాట్లాడారు.

శ్రీ రావు తమ నియోజకవర్గంలో 5 రోజుల పర్యటనలో ఉన్నారు.

భద్రకాళి, ఎమ్మార్ కాళి ఎంత్రి ప్రాంతాలలోని సమస్యలు రెడ్డి, వ్యాపారం, [illegible] నగరం 60 కి. మీ. లు విస్తరించి ఉన్నదని, వార్డుకు అదనపు రు. 2 కోట్లకు చేరిందని తెలియచేసారు.

రాష్ట్రంలోని పురపాలకసంఘాలలోని మరి మధ్య కార్యాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీపతి పుల్లారెడ్డి ఈ సంవత్సరం ప్రతి పురపాలక సంఘంలోను రు. 5 లక్షలు చొప్పున పథకం పనులు చేయబడుతుందన్నారు.

సాంకేతిక విద్యా శాఖ మంత్రి శ్రీ ఐ. హయగ్రీవాచారి అధ్యక్షత వహిస్తూ—మనం యుద్ధ సేవకం పని త్వరితంగా సాగుతున్నదని 40 వేల్ల వరకు అయిందని అన్నారు.

నగర వీధులలో, రద్దీ తగ్గించడంకు ఎక్కడ ఉన్న చెరువులని సమస్యలు శ్రీయుతులు ఆర్. బుచ్చయ్య, మాజీ జగన్నాథం [పం ఎస్. వి. ఆ] డా. ఐ. వి. మూర్తి, కాళి దాస్, దేవదాస్, ఎడవాల సత్యనారాయణ గోపాలరావు తదితరులు ప్రసంగించారు.

సన్నకారు రైతులకు రు. 47 లక్షల ఋణదానం

వరంగల్ సన్నకారు రైతులు అభివృద్ధి సంస్థ తలపెట్టిన వివిధ పథకాల కింద వరంగల్ వారం జరగనున్నదని బహిరంగసభలో వివరించగా, సాధ్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 1530కి రు. 4708450 ల విలువగల ఋణాలను అందజేశారు, ఈ పథకాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, ఆంధ్ర బ్యాంకు తెలంగాణ బ్యాంకు సెట్టుబడి పెట్టాయి, సమావేశానికి గ్రామీణాభివృద్ధి సాధ్య మంత్రి శ్రీ ఎర్రబెల్లి శేషావతారం అధ్యక్షత వహించారు.

జనగామ పోస్టాఫీసు ఆరంభం

అదే రోజున శ్రీ నరసింహారావు జనగామ హెడ్ పోస్టాఫీసుకు ప్రారంభోత్సవం చేస్తూ పనిచేసిన పేదలకు మనీఆర్డర్ వ్యవస్థ తప్పకుండా సాధ్య అన్నారు.

ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ పాల్ రాజన్ అధ్యక్షత వహిస్తూ— గడచిన నాలుగు నెలల్లో 6 హెడ్ పోస్టాఫీసులు, 150 బ్రాంచి ఆఫీసులు, 2500 లెటర్ బాక్సులు ఏర్పరుచబడ్డాయి అన్నారు.

1981లో 400 పోస్టాఫీసులు, 3000 లెటర్ బాక్సులు ఏర్పరుచబడ్డాయని అయిన చెప్పారు.

అంతకుముందు శ్రీ నరసింహారావు చెరియాల్ తాలూకా కేంద్రంలో రు. 40 వేల విలువగల 6 పడకల కుటుంబనియంత్రణ కేంద్రానికి రు. 108000ల విలువగల బాలకు వసతి గృహానికి ప్రారంభోత్సవం చేసారు.

పరిగి గంగమ్మ జాతర 6న ఇక్కడ వరంగల్ తో ప్రారంభమయింది.

గంగమ్మ భక్తులు వివిధ రకాల వేషాలు ధరించి వీధులలో వూరేగింపులు జరిపారు.

మహారాష్ట్రలో కాంగ్రెస్(యు) ప్రభుత్వం : కేశవులు జోస్యం

హైదరాబాద్, మే 9 : వచ్చే లోపల ఎన్నికలు, మహారాష్ట్రలో కనుక పార్టీ అధికారానికి రాగలదని ఎదురుచూసి [యు] ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. కేశవులు ధీమా చెప్పారు.

మహారాష్ట్రలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాలలోనూ ప్రజలు ప్రస్తుత గాంధి ప్రభుత్వం మీద ప్రజలు విరిసాయాయని అయన ఒక పత్రికా రంగం రాత్రి పత్రికా విలేకరులతో అన్నారు, కాంగ్రెస్ [ఐ] అధికారంలో ఉన్న రాష్ట్రాలలో చాలా భద్రతల ఎత్తివేతే నిరంతరం పీడించడం, ధరల పెరుగుదల వల్ల ప్రజలకు కష్టాలు రగిలిందని శ్రీ కేశవులు వివరించారు,

ఒంటే కేంద్రంలోని కాంగ్రెస్ [ఐ] ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరునుబట్టి చూస్తే లోపల్లో ఎన్నికల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగే వీలున్నదని అయిన ఆరోపించారు

ప్రతిపక్ష పార్టీలతో విభేదాలు మరచి కలసి కట్టుగా పని చేయడంవైన, అధికార పార్టీ ఎన్నికల్లో సాగించే అక్రమాలు గురించి ప్రజల దృష్టిపైన తీసుకుని ఎన్నికలు [పతి కలిగి అవకాశం ఉంటుంది అని శ్రీ కేశవులు వ్యాఖ్యానించారు.

ప్రతిపక్ష పార్టీలలో 1తృతీక వంశాలకు

(మిగతా 4 కాలంలో)

మామిడికాయల రవాణాలో అధికంగా ఉన్న వ్యాగను రేట్లు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, మే 9 : విజయవాడ డివిజను నుంచి బ్రాడ్‌గేజి స్టేషనులు అన్నింటికి మామిడికాయల రవాణా విషయంలో 75 శాతం రేట్లు చొప్పున మంజూరు చేయాలని రైల్వే అధికారులు కోరినా కొద్ది స్టేషనులకు మాత్రం ఏక మొత్తం రేటుగా 80 శాతం ఇవ్వటం మామిడి పండ్ల ఎగుమతి రవాణా దారులకు గాని రైతులకుగాని ప్రయోజనకరం కాదని ఆంధ్ర పండ్ల వ్యాపారుల సంఘం కార్యవర్గంవారు పేర్కొన్నారు.

ఆంధ్ర పండ్ల వ్యాపారుల సంఘంవారు ఇటీవల ఇక్కడ శ్రీ టి. గోవిందరెడ్డి అధ్యక్షతన సమావేశమై కొద్ది స్టేషనులకుమాత్రమే యిచ్చిన రాయితీ రేట్ల విషయం చర్చించారు

సౌత్ ఈస్టర్న్ రైల్వే అధికారులు 75 శాతంకు వ్యాగన్ రేటులు ఇచ్చి నరుమనకు నిర్ణయించిన పేర్కొంటూ కొద్ది స్టేషన్లకు మాత్రమే మామిడికాయల రవాణాకు యిచ్చిన రాయితీ రేట్ల వల్ల ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న చిక్కులను వారు చర్చించారు. విజయవాడ డివిజనులో మామిడి కాయల రవాణాదారులు ఎక్కువ ఖర్చును భరించవలసి వస్తున్నదన్నారు. ఈ పేరుతో రైతులు నష్టం భరించవలసి వస్తున్నదన్నారు

సౌత్ ఈస్టర్న్ రైల్వేవారు మంజూరు చేసిన విధంగా అన్ని స్టేషన్లకు 75 శాతం రేటును వ్యాగనుల సరఫరా చేస్తే మామిడి కాయల రవాణా పరిధి ఎక్కువ సాగగలదన్నారు.

తిరుపతిలో గంగమ్మ జాతర

తిరుపతి, మే 9 : వారం రోజులపాటు జరిగే గంగమ్మ జాతర 6న ఇక్కడ వరంగల్ తో ప్రారంభమయింది.

నేడే ప్రారంభం
తెనాలిలో నూతన థియేటర్ ప్రియ DE. LUXE
పొయంత్రం గం॥ 6-30 ఆటతో ప్రారంభించబడుతోంది.
నవజ్యోతి పిక్చర్స్
కళ్యాణచక్రవర్తి
కళ్యుమకలర్
రేపు ఆదివారం 4 ఆటలు
కృతజ్ఞతాంజలి!
30-4-80నజరిగిన ప్రియ DELUXE ప్రారంభోత్సవానికిస్వయంగావిచ్చేసిన వారికి...శుభాకాంక్షలు పంపినవారికి...పత్రికాముఖంగా శుభాకాంక్షలు తెల్పినవారికి... అభిమానులకు తెలుగు ప్రేక్షకులకోసానికి అందరికి మా కృతజ్ఞతాంజలి!
ది పూర్ణా సినీ థియేటర్స్ (P) Ltd.,
విజయవాడ - 3.

రాజకుమారి ఎసి
[447855] మద్రాసు
11 5 80లదివారం ఉ.10గంటలకు
ఖైదీబాబాయ్ కలర్]
శోభన్‌బాబు, వాణిశ్రీ మరియు
పెద్దలకు జాతికి





పెండ్లికి ముందు — తర్వాత

వ్యక్తిగత సమస్యలు లేక శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమును, లావణ్యమును ఉత్తమ చికిత్స చేయబడును 50 సం. అనుభవంగల బాలల ప్రఖ్యాతి స్పెషలిస్ట్
Dr. KAI (Govt. Regd)
సమయం : ఉ. 8 గం. నుండి 1 గం. వరకు, సా. 4 గం. నుండి రా. 9.30గం. వరకు ఆదివారము సెలవు లేదు. ఫోన్: 74658.
రాయ్ మెడికల్ హాల్
గాంధీనగర్, విజయవాడ-3.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada
Phones: 73667 & 73226.